నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 9-6-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 233 పేజీలు:6 వెల: రూ.1/-

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అల్పాహారంగా రాగిజావా : మంత్రి సబిత

హైదరాబాద్, జూన్ 8: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారంగా రాగిజావా ఇవ్వనున్నట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 20న విద్యా దినోత్సవం రోజున కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రతి రోజూ ప్రార్థనా సమయానికి ముందు విద్యార్థులకు 250 మిల్లీ లీటర్ల రాగిజావను అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 28,606 ప్రభుత్వ పాఠశాలల్లోని 25.26లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు.

సచివాలయంలోని కార్యాలయంలో విద్యాశాఖ పనితీరుపై మంత్రి సమీక్షించారు. జూన్ 20న నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 'మన ఊరు –మన బడి', 'మన బస్తీ ? మన బడి' కింద సకల వసతులతో ఆధునికీకరించిన వెయ్యి ప్రభుత్వ పాఠశాలలకు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవం చేస్తారని చెప్పారు. రాష్ట్రంలోని ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న 16.27లక్షల మందికిపైగా విద్యార్థులకు మూడేసి చొప్పున వర్క్ బుక్స్, ఆరు నుంచి 10వ తరగతి చదువుతున్న 12.39 లక్షల మంది విద్యార్థులకు సబ్జెక్టు ఒక్కో నోట్ పుస్తకం చొప్పున అందించనున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు, సమాచార బదలాయింపు కోసం రాష్ట్రంలోని 20వేల మంది ఉపాధ్యాయులకు టాబ్‌లను అందించనున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని 1600 పాఠశాలల్లో నిర్మించిన 4,800 డిజిటల్ తరగతులను విద్యా దినోత్సవం ప్రారంభించిచేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 20న నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాల నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు సభలు, సమావేశాలను నిర్వహించి రాష్ట్రంలో విద్యారంగంలో సాధించిన విజయాలను వివరించాలని సూచించారు.

అలాగే 10వేల గ్రంథాలయాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రూ.190 కోట్లు ఖర్చు చేసి 30లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాలను ఇప్పటికే జిల్లా కేంద్రాలకు తరలించామని మంత్రి తెలిపారు. 26లక్షల మంది విద్యార్థులకు రూ.150 కోట్లు వెచ్చించి ఒక్కో విద్యార్థికి రెండేసి జతల యూనిఫామ్‌ను అందిస్తున్నామని మంత్రి వివరించారు. సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులకు పొంగులేటి ఆశీర్వాదం

ఖమ్మం, జూన్ 8: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం యాదవ్ మనవరాలి వివాహం సూర్యాపేటలోని పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం జరిగింది. ఈ వేడుకకు ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో పొంగులేటితో పాటు డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ బాబు, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఏన్కూర్ తహసిల్దార్

ఖమ్మం, జూన్ 8: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంజిల్లా ఎన్కూర్ మండలం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు..ఓ రైతు వద్ద నుంచి పొలం మార్చే విషయంలో మూడు వేల రూపాయలు లంచం డిమాండ్ చేసిన ఏన్కూర్ తహసిల్దార్ ఖాసిం.రైతు వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీకి పట్టుబడిన ఏన్కూర్ తాసిల్దార్ ఖాసిం



నేటి కందం– నేటికి అందం

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ రూ.200 పెన్షన్.. 3 గంటల కరెంటు : కేటీఆర్

జడ్చర్ల, జూన్ 8:కాంగ్రెస్ ఓటు వేస్తే మళ్లీ రూ.200 పెన్షన్, 3 గంటల కరెంటు వస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. జడ్చర్లలో డబుల్ బెడ్రూం ఇండ్లకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 'కాంగ్రెస్ హయాంలో పెన్షన్ కూడా సరిగా లేదు. చారానకోడికి బారాన మసాలా అన్నట్లుగా ఇచ్చినోళ్లు ఇంద్రుడు చంద్రుడు అని డబ్బా కొట్టుకుంటూ పెద్ద పెద్ద బిల్డప్‌లు. జడ్చర్ల నియోజకవర్గంలోనే 32,477 మందికి నెలకు రూ.2వేలు, రూ.3వేల చొప్పున ఆసరా పెన్షన్లు ఇచ్చి.. పెద్ద మనుషుల ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నది తెలంగాణ ప్రభుత్వం కాదా? కాంగ్రెస్ హయాంలో సంవత్సరానికి రూ.800కోట్లు పెన్షన్లకు ఖర్చు చేస్తే.. తెలంగాణ ప్రభుత్వంలో 46లక్షల మందికి సంవత్సరానికి రూ.12వేలకోట్లు ఖర్చు చేస్తున్నాం. మేము చెప్పేదైతే కాంగ్రెస్ నాయకులు లెక్కలతో వస్తే లక్ష్మారెడ్డి చర్చలకు సిద్ధంగా ఉన్నారు' అని స్పష్టం చేశారు.

మీరు చేసిన ఉద్ధారకమేంది.. మేం చెడగొట్టిందేంది..

'ఏ రంగంలో చర్చకు వస్తరో రండి. మీరు చేసి ఉద్ధారకమేంది. మేం చెడగొట్టిందేది. మేము అన్నీ బాగుచేశాం. కానీ ఇవాళ నోటికి వచ్చిక బూతులు మాట్లాడుతున్నరు. జడ్చర్లలో కాంగ్రెస్ అభివృద్ధి కనిపిస్తలేరు. దశాబ్దాలు మీరు పీకి పందిరేస్తే.. మేం వచ్చి చెడగొట్టినం. జడ్చర్లను గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా చేసేందుకు త్వరలోనే ఆదేశాలిస్తాం. ఎమ్మెల్యే కోరిక మేరకు రూ.30కోట్ల నిధులు త్వరలోనే విడుదల చేస్తాం. సీఎం కేసీఆర్ రాక ముందు చెరువు, సాగునీరును ఎవరూ పట్టించుకోలేదు. రైతాంగం కరెంటు రాక ఆకాశం వైపు చూసుకుంటే ఉండే పరిస్థితుల్లో.. అప్పులపాలై సచ్చిపోయినా ఎవరూ పట్టించుకోలే. కేసీఆర్ వచ్చాక ముఖ్యమంత్రి, ఏ ప్రధానమంత్రి చేయని ఆలోచన చేశారు. వానాకాలం నాట్లు వేసే టైమ్ వచ్చిందంటే ఇవాళ మీ ఫోన్లు టింగు టింగుమని మోగుతలేవా? రైతుబంధు మీ ఖాతాల్లో పడుతలేదా? ఎకరం పొలం ఉంటే రూ.10వేలు వస్తున్న మాట వాస్తవం కాదా? ఒక్క జడ్చర్ల నియోజకవర్గంలోనే రైతుబంధు కింద 88,591 మంది రైతులకు ఇప్పటికీ రూ.900కోట్లకుపైగా ఖాతాల్లో జమ చేశాం' అని తెలిపారు.

ఎవరైనా కాంగ్రెసోళ్లు అరపైసా ఇచ్చారా?

'రైతులను నేను అడుగున్నా ఎవరైనా కాంగ్రెసోళ్లు అరపైసా ఇచ్చారా? పంట పెట్టుబడి కింద అరపైస పంట సాయం చేసిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఉన్నారా ఈ దేశంలో. మరి వాళ్లు అధికారంలో ఉన్న నాడు ఎందుకు ఆలోచన చేయలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న నాయకుడు, దిల్ ఉన్న నాయకుడు కాబట్టే.. ఏ రైతు కుటుంబం రోడ్డున పడకూడదని రూ.5లక్షల రైతు బీమా అమలు చేస్తున్నరు. రైతు రూపాయి కట్టనవసరం లేకుండా ప్రభుత్వమే రూ.1450కోట్లు చెల్లించి రైతులకు రైతుబీమా అమలు చేయిస్తున్న నేత కేసీఆర్. జడ్చర్లలో రైతుబీమా కింద 1430 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబం ఖాతాలో రూ.5లక్షలు జమ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. దేశంలో నాలుగైదు చోట్ల కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. ఎక్కడైనా రైతుబీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ సంస్కారం ఉన్నదా? మీరు వచ్చి మాపై మాట్లాడుతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్‌ను 6 నుంచి 10శాతానికి పెంచామని, పోడు భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు.

చెరువుల పునరుద్ధరణతో కులవృత్తులకు జీవం : మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, జూన్ 8:(నేటినిజం ప్రతినిధి): ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధిస్తుందని రాష్ట్ర గిరిజన, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లోభాగంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం వల్ల అటు వ్యవసాయంతో రైతులు, చెరువులపై ఆదారపడ్డ కులవృత్తులకు పునర్జీవం కల్పించారని కొనియాడారు.

సీఎం కేసీఆర్(అఓ ఐఅఖీ)కు ఉన్న విజన్‌తోనే దేశంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్‌వన్ గా నిలిచింది. కాళేశ్వరం ప్రాజెక్టు (ఐజీశ్రీవబష్టలిజీతీజీఎ)ద్వారా 19 లక్షల ఎకరాలకు సాగు పెరిగిందని అన్నారు. ఏడాదికి రెండు పంటలు పండేలా చేశారని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే చెరువులు పూర్తిగా ఎండిపోయాయి.

నాడు చేపల దిగుమతి చేసుకునే స్థాయి నుంచి నేడు ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి రాష్ట్రంలో మత్స్య సంపద పెరిగిందన్నారు. చెరువులో కోట్లాది ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా గంగపుత్రులు జీవనోపాధి పెరిగిందని పేర్కొన్నారు. అంతరించి పోతున్న కులవృత్తులను కాపాడుకోవడానికి,గ్రామీణ ప్రాంతాలు కళకళలాడేలా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్‌పర్సన్ కుమారి అంగోత్ బిందు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, మత్స్యశాఖ జిల్లా అధికారి నాగమణి, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

50 సంవత్సరాల్లో రాష్ట్రంలో సక్రమంగా పని చేస్తే ఈ సమస్యలెందుకుంటయ్..: కేటీఆర్

మహబూబ్‌నగర్, జూన్ 8:కాంగ్రెస్ అధికారంలో ఉన్న 50 సంవత్సరాల్లో రాష్ట్రంలో సక్రమంగా పని చేస్తే ఈ సమస్యలెందుకుంటయ్.. ఈ యాత్రలెందంటూ ఆ పార్టీ నేతలపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి ధ్వజమెత్తారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో డబుల్ బెడ్రూం గృహ సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 'సీఎం కేసీఆర్ పిలుపు మేరకు మిషన్ కాకతీయలో బాగు చేసుకున్న చెరువులకాడ నిండిన నీళ్లను చూస్తూ పండగ చేసుకున్నాం. దేవరకద్ర నియోజకవర్గంలో ఓ పరిశ్రమకు భూమిపూజ చేశాం. ఆ తర్వాత మహబూబ్‌నగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు శంకుస్థాపన చేశాం.జడ్చర్లలో లక్ష్మారెడ్డి నాయకత్వం 560 డబుల్ బెడ్రూం ఇండ్లను పేదలకు అందించే కార్యక్రమాలను మృగశిర కార్తె నాడు చేసుకున్నందుకు ఆనందంగా ఉంది. మహబూబ్‌నగర్‌కు హెలికాప్టర్‌లో వస్తూ పైనుంచి చూస్తుంటే ఎర్రటి ఎండాకాలంలో నిండుకుండల్లా మారి.. మత్తళ్లు దుంకుతున్నయ్. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హెలికాప్టర్ నుంచి ఉద్దండాపూర్, కరివెన ప్రాజెక్టులను చూపించారు. ఈ ప్రాజెక్టులు నిండితే 1.44లక్షల ఎకరాలకు నీళ్లు రాబోతున్నాయి మీతో సంతోషాన్ని మీతో పంచుకుంటున్నాం. ఒకసారి కృష్ణా నీరు జడ్చర్లకు వస్తే దశాబ్దాల పాలమూరు గోస, పీడపోతుంది.. నా జన్మ ధన్యమవుతుందని రైతుల సంతోషాన్ని మీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాతో పంచుకున్నారు' అని కేటీఆర్ తెలిపారు.

పండుగ చేసుకునే ప్రయత్నంలో మనముంటే..

'ఒక నాయకుడికి, ప్రజాప్రతినిధికి ప్రజలపై ఏమవుందో ఇదొక ఉదాహరణ చాలు. మిడ్జిల్‌లో చెక్‌డ్యామ్‌లు కడితే 5వేల ఎకరాలకు నీళ్లు వచ్చాయి. నియోజకవర్గంలో 628 చెరువులుంటే రూ.80కోట్లతో 371 చెరువులకు మరమ్మతులు చేశాం.

వాటితో గంగపుత్రులు, ముదిరాజ్‌లకు, రైతులకు లాభం జరిగిందని చెరువుల పండుగ సందర్భంగా లక్ష్మారెడ్డి సంతోషంతో చెబుతున్నారు. తొమ్మిదేళ్లు నిండి పదేళ్లలో అడుగుపెడుతున్న తెలంగాణలో కొంత సంతోషకరమైన వాతావరణంలో పండగ చేసుకునే ప్రయత్నంలో మనమున్నాం. 15రోజుల కిందట కాంగ్రెస్ నేతలు పాదయాత్ర చేసుకుంటూ ఇక్కడకు వచ్చారు. వచ్చి మంచి మనిషి లక్ష్మారెడ్డిని నోటికి వచ్చినట్టు తింటిపోయిండు. కాంగ్రెస్ అధ్యక్షుడికి నోటిదూల ఎక్కువ.

ఇది వరకు వచ్చిపోతే తిట్టిపోతే 45వేల మెజారిటీతో లక్ష్మారెడ్డిని మీరు గత ఎన్నికల్లో గెలిపించారు. ఈ సారి లక్ష్మారెడ్డిని 90వేలకుపైగా ఓట్ల మెజారిటీతో గెలిపించి ఆ సన్నాసులకు సమాధానం చెప్పాలి. ఆడబిడ్డలు, అన్నదమ్ములు ఆలోచన చేయాలి. కాంగ్రెసోళ్ల కథ ఎట్లనున్నదంటే.. ఒకాయనేమో రోడ్లు పట్టుకొని తిరుగుతున్నడు. 750 కిలోమీటర్ల తిరిగినా అంటున్నడు.. నిన్ను ఎవరు తిరుగుమన్నరు.. ఇంత గోసనీకెందుకొచ్చింది. మీరున్ననాడు 50 సంవత్సరాలు సక్కగా పని చేస్తే ఈ సమస్యలు ఎందుకుంటయ్..? ఈ యాత్రలు ఎందుకుంటయ్..? 50–55 సంవత్సరాలు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించింది కాంగ్రెస్ కాదా? 2014 ముందు పరిస్థితి ఎట్ల ఉండేది. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కాక ముందు తెలంగాణలో రైతుల పరిస్థితి ఏంటీ? ఆడబిడ్డల పరిస్థితి ఏంది? తాగు, సాగునీటి పరిస్థితేంటీ? ఎలా ఉండేదో ఒకసారి పరిస్థితి గుర్తు చేసుకోవాలి' అన్నారు.

కరెంటియ్యమని బతిమిలాడుకున్న పరిస్థితులు మరిచిపోదామా?

'ఆనాడు ఇదే జడ్చర్లలో కాంగ్రెస్ ప్రభుత్వంలో హయాంలో కరెంటు సక్కగా రాక సుట్టమో.. తెలిసినాయన చనిపోతే మనమే కదా కరెంటోళ్లకు ఫోన్ చేసి బతిమిలాడుకున్నాం. అన్నా అరగంట కరెంటియ్యి. బాయికాడికి పోతున్నాం. స్నానాలు చేయాలి. దండంపెడుత ఓ అరగంట కరెంటియ్యి అని బతిమిలాడుకున్న పరిస్థితులను మరిచిపోదామా? ఇవాళా ఆ పరిస్థితి ఉన్నదా? కాంగ్రెస్ ఉన్న సమయంలో రైతులకు ఆరుగంటల కరెంటు వచ్చిందా? ఆ కరెంటును రెండు దఫాలుగా ఇస్తుండే. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవుడు. మోటార్లు పేలిపోతయ్. కరెంటు రాదు.. వచ్చినా పారిన మడే పారుతది తప్ప కింద మడి పారే పరిస్థితి లేకపోయేది.

అట్లుండే కాంగ్రెస్ పరిపాలన. తాగునీటి కోసం గోస. మహబూబ్ నగర్‌లో 14 రోజులకొకసారి తాగునీరు వచ్చేది. జడ్చర్లలో పరిస్థితులు ఎలా ఉండేవో మీకే తెలుసు. ఎండకాలం వచ్చిందంటే ఎమ్మెల్యేలు, సర్పంచులు, ఎంపీపీలు, ఎంపీటీసీలకు భయపడుతుంటే. ఏ ఊరికి వెళ్తే బిందెలు అడ్డం పెడుతరో.. బోర్లు అడుగుతరో భయపడే పరిస్థితులు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆ పరిస్థితులు ఉన్నాయా? మిషన్ భగీరథతో కడుపునిండా నీళ్లు వస్తున్న మాట వాస్తవం అయితే గట్టిగా చప్పట్లతో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు చెప్పాలి' అనగా.. సభా ప్రాంగణమంతా చప్పట్లతో దద్దరిల్లింది.

కోర్టుల్లో కేసులు పెట్టి అడ్డుకునే ప్రయత్నం చేసినా..

'75 సంవత్సరాల్లో ఏ కాంగ్రెస్ సన్నాసి నాయకుడు చేయని ఆలోచన చేసి రూ.43–44వేల కోట్లతో ఇంటింటికి నల్లా పెట్టి భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం ఓ ముఖ్యమంత్రి ఆలోచన చేసి నీళ్లిచ్చిన మాట వాస్తవం కాదా? హైదరాబాద్ బంజారాహిల్స్ దొరుకుతున్న నీళ్లు? జడ్చర్లలో బంజారాతండాలో వస్తున్న మాట వాస్తవం కాదా? ఉద్దండాపూర్, కరివెన రిజర్వాయర్ 90శాతం పనులు పూర్తయిన మాట వాస్తవం కాదా? పాలమూరు ? రంగారెడ్డి పథకాన్ని కాంగ్రెస్ పట్టించుకోకపోతే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఎన్ని కేసులు పెట్టినా, కోర్టులతో అడ్డుకునే ప్రయత్నం చేసినా బీజేపోళ్లు కృష్ణా జలాలు వంచకపోయినా వాయువేగంతో పూర్తి చేసుకుంటూ ఆగస్ట్, సెప్టెంబర్ నాటికి కరివెన, ఆ తర్వాత రెండు మూడు నెలలకు ఉద్దండాపూర్ నిండి జడ్చర్ల నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుంది' అని ప్రకటించారు.

తెలంగాణ రన్‌ను విజయవంతం చేయాలి : చీఫ్ సెక్రటరీ శాంతికుమారి

హైదరాబాద్, జూన్ 8: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 12 వ తేదీన నిర్వహించే తెలంగాణ రన్ లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కోరారు. తెలంగాణ రన్ నిర్వహణపై గురువారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీపీ అంజనీ కుమార్ తో సహా పలువురు సీనియర్ పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

సీఎస్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలోని మైదానం నుంచి జరిగే 2 కె, 4 కె రన్ లను ప్రధానంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ రన్‌లో కనీసం నాలుగు వేల మంది రన్నర్లు పాల్గొంటారని వివరించారు. నగరంలోని యువత, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ సంస్థల ప్రతినిధులు, పోలీసులు పాల్గొంటారని వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా రన్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జీఏడీ కార్యదర్శి శేషాద్రి, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్, ఐజీ రమేష్ రెడ్డి, అడిషనల్ సీపీ లు విక్రమ్ సింగ్ మాన్, సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు..

–తెలంగాణలో రాగల 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు

హైదరాబాద్ జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నేడు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. నిన్న ఉత్తర చత్తీస్‌ఘడ్ నుంచి తెలంగాణ మీదుగా ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక వరకు ఉన్న ద్రోణి ఈ రోజు బలహీన పడింది. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా వాయువ్య, పశ్చిమ దిశల నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు ఈ రోజు కేరళలో ప్రవేశించాయి. రాగల 48 గంటల్లో కేరళ అంతటా.. తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని భాగాలకు ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

రాగల 3 రోజులకు వాతావరణ సూచన...

తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు, రేపు అక్కడక్కడ.. ఎల్లుండి కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ రోజు, రేపు తెలంగాణ రాష్ట్రంలో ఉరుములు , మెరుపులు, ఈదురు గాలులుతో (గాలి గంటకు 30 నుంచి 40 కి మీ వేగం) కూడిన వర్షాలు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. ఎల్లుండి ఉరుములు మరియు మెరుపులుతో కూడిన వర్షములు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు, రేపు రాష్ట్రంలో వడగాలులు అక్కడక్కడ వీచే అవకాశం ఉంది. ముఖ్యంగా ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట , కొత్తగూడెం, అదిలాబాద్, కొమరం భీం , మంచిర్యాల్, నిర్మల్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

1000 నోట్లను తిరిగి ప్రవేశపెట్టే దిశగా ఎలాంటి ఆలోచన లేదు

– కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగింపు : ఆర్బీఐ గవర్నర్

ముంబై జూన్ 8 (ఎకిస్ ప్రెస్ న్యూ స్); : రూ. 500 నోట్లను ఉపసంహరించడం లేదా రూ. 1000 నోట్లను తిరిగి ప్రవేశపెట్టే దిశగా ఎలాంటి ఆలోచన చేయడం లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. పెద్ద నోట్లపై ప్రజలకు ఎలాంటి ఊహాగానాలు అవసరం లేదని పేర్కొన్నారు. రూ. 2000 నోట్లను ప్రభుత్వం ఇటీవల చలామణి నుంచి ఉపసంహరించిన క్రమంలో ఆర్బీఐ గవర్నర్ ఈ మేరకు వివరణ ఇచ్చారు.మార్కెట్‌లో చలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో సగం నోట్లు తిరిగి వచ్చాయని చెప్పారు. బ్యాంకులకు తిరిగివచ్చిన రూ. 2000 నోట్ల విలువ రూ. 1.82 లక్షల కోట్లుగా నమోదైంది. ఇక బ్యాంకులకు తిరిగివచ్చిన 2000 రూపాయల నోట్లలో 85 శాతం బ్యాంక్ డిపాజిట్ల రూపంలో రాగా, మిగిలినవి నోట్ల మార్పిడి జరిగిందని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కాగా, ద్రవ్య విధాన సమీక్షలో భాగంగా వడ్డీ రేట్ల పెంపు విషయంలో ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది.విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే ఈసారి కూడా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆర్బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపో రేటు 6.50 శాతం వద్ద అలాగే కొనసాగుతుందని తెలిపారు. ఎస్‌డీఎఫ్ రేటు 6.25 శాతం, ఎంఎస్‌ఎఫ్ రేటు 6.75 శాతం, బ్యాంక్ రేటు 6.75 శాతం వద్ద స్థిరంగా ఉంటాయని వెల్లడించారు.

మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వవైభవం: మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, జూన్ 8:మిషన్ కాకతీయతో రాష్ట్రంలోని చెరువులకు పూర్వవైభవం వచ్చిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం సోమరం, గుర్తూరు చెరువుల వద్ద నిర్వహించిన చెరువుల పండుగలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో తెలంగాణలోని నీటి వనరులను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత, సీఎం కేసీఆర్‌నేతృత్వంలో మిషన్ కాకతీయ ద్వారా ఐదువేల కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని 46వేల చెరువులను పునరుద్ధరించడం ద్వారా పూర్వవైభవం తీసుకొచ్చారని వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రూ. 179 కోట్ల ఖర్చుతో 601 చెరువులను, పాలకుర్తి నియోజకవర్గం లో రూ.61 కోట్లతో 331 చెరువులను బాగు చేసినట్లు వివరించారు. దీనివల్ల 119 శాతం భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు.

చెరువుల కింద 150 శాతం పంటల సాగ

మహిళాసాధికారత మాటల్లోనేనా..!

భరతజాతి అమృతోత్సవాలు ఘనంగా నిర్వహించిన సంధర్భమిది. ఏడు దశాబ్దాలకు పైగా స్వతంత్ర భారతి పురోగమనదిశలో పయనించే సకల ప్రయత్నాలు చేస్తున్న ప్పటికీ మహిళాశక్తి నిర్వీర్యం కావడం చూస్తూనే ఉన్నాం. దేశంలోని నేటికీ అధిక జనాభా పేదరికంలోనే మగ్గుతు న్నారు. ప్రకృతిలో సగభాగమైన మహిళ శక్తియుక్తులను వినియోగించుకోవడంలో ఈ పురుషాధిక్య సమాజం ఉ ద్దేశపూరితంగానే నిర్లక్ష్యం చేస్తున్నట్లు గత చరిత్ర బోధిస్తున్నది. మహిళల్లో అవిద్య, ఇంటర్నెట్ అజ్ఞానం, భాషా హద్దులతో పేద మహిళలు అభివృద్ధికి దూరంగా, పేదరికానికి సమీపంగా మగ్గుతూనే ఉన్నారు. విద్యావంతులైన మహిళలు కూడా అర్హతకు తగిన ఉద్యోగాలు, ఉద్యోగాలకు తగిన వేతనాలు పొందడంలో విఫలం అవుతున్నారు.

ఆధునిక మహిళాలోకం:

మానవీయత పలుచబడడం, విడాకుల సంస్కృతులు పెరగడం, సింగిల్ పేరెంటింగ్ భావనలు సర్వసాధారణం కావడం, సహజీవన విధానాలు బయట పడడం, సువిశాలా భవనాల్లో మానవ సంబంధాలు పలుచబడడం లాంటి నవ్య నాగరికతలు మొలకెత్తుతూనే ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో 432 మిలియన్ల మహిళలు పని చేయగల స్థితిలో ఉండగా, వీరిలో 343 మిలియన్ల మహిళలు అసంఘటిత రంగంలోనే ఉన్నారు. దేశ జిడిపిలో 18 శాతం వరకు మహిళలు అందిస్తున్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. కరోనా విపత్తు సమయంలో లక్షల మంది యువత, ముఖ్యంగా మహిళలు ఉద్యోగ ఉపాధులను కోల్పోయిన సంగతి మనకు తెలుసు. ఉన్నత విద్య లేకపోవడం, వివాహ సంబంధ సమస్యలు, సంతాన బాధ్యతలు, కుటుంబ భద్రత, పని ప్రదేశం నుంచి దూరంగా ఉండడం, రవాణా వసతుల కొరత, గృహ సంబంధ బంధనాలు, లింగ వివక్ష, అసమాన వేతనాలు, ఆర్థిక స్వేచ్ఛ లేకపోవడం, ఆడది వంటింటి కుందేలని భావించడం, చులకన భావం లాంటి పలు సమస్యలతో మహిళలు తమ నైపుణ్యాలను భరతమాత సేవలో అంకితం చేయలేక పోవడం సోచనీయం. మహిళా సాధికారత, మహిళా స్వేచ్ఛలకు వ్యత్యాసాలను తెలుసుకోవాలి. విద్యార్హతలు పెరిగితే వేతనాలు, గౌరవం, ఆర్థిక స్వేచ్ఛలు అధికం అవుతాయి.

ప్రభుత్వ చొరవ:

కేంద్రప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ చేపట్టిన 'కామన్ సర్వీస్ సెంటర్స్ (సియస్‌సి)' ద్వారా అర్హత కలిగిన మహిళలకు డిజిటల్ అక్షరాస్యత కల్పిస్తూ సరైన ఉద్యోగాలను కల్పించుటకు కృషి జరుగుతున్నది. అంకుర సంస్థల స్థాపనలో మహిళల్ని ప్రోత్సహించడానికి 'జీవితం' అనబడే పథకం ప్రవేశ పెట్టి 'సోషల్ ఇంపాక్ట్ ఆన్ వీల్స్' లాంటి లక్ష్యాలతో చొరవ తీసుకోవడం ముదావహం. డిజిటల్, ఫైనాన్సియల్ లిటరసీ కల్పనతో పట్టణ, గ్రామీణ మహిళలకు సరైన శిక్షణ వ్యవస్థలు కల్పించాల్సి ఉంది. కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ నేతృత్వంలో సామాజిక భద్రత కేంద్రంగా ఆన్‌లైన్ ట్యూటర్స్, ట్రేనర్స్, సెల్లర్స్, ట్రావెల్ ఏజంట్లు, ఐటి సంబంధ ఉద్యోగాలు, ఫ్రీలాన్సర్స్, క్లౌడ్ కిచెన్ ఆపరేటర్స్, ఎంటర్‌ప్యూనర్‌షిప్ లాంటి రంగాల్లో మహిళాలోకాన్ని సమర్థవంతంగా వినియోగించు కోవలసి ఉంది. ప్రస్తుతం పనికి ఆహార పథకం (యంజియ న్ఆర్ఈజిఏ) ద్వారా 50 శాతం మహిళలు లబ్ది పొందడం జరుగుతోంది. దేశవ్యాప్తంగా 6.9 మిలియన్ల స్వయం సహాయక బృందాల ద్వారా 70 మిలియన్ల మహిళలు లబ్ధి పొందడం జరుగుతున్నది. వైద్య ఆరోగ్య శాఖలో అధిక మొత్తంలో మహిళాశక్తి వినియోగం జరుగుతున్నదని మనకు తెలుసు. వీటికి తోడుగా 'నేషనల్ రూరల్ లైవ్‌లీవుడ్ మిషన్', 'స్వచ్ఛ భారత్ మిషన్' లాంటి ఇతర పథకాలు కూడా మహిళలకు అందుబాటులోకి వచ్చాయి.

అంకుర సంస్థల్లో మహిళలు:

భారతదేశ సమగ్రాభివృద్ధిలో అంకుర సంస్థల (స్టార్ట్‌అప్స్) పాత్ర వెలకట్టలేనిది. ప్రపంచంలోనే 3వ అతి పెద్ద అంకుర వ్యవస్థ కలిగిన భారత్‌లో మహిళలకు ప్రాధాన్యత పెంచాల్సి ఉంటుంది. డిజిటల్ ఇండియాలో దాదాపు 10 శాతానికి పైగా అంకుర సంస్థలు మహిళలు ప్రారంభించడం హర్షదాయకమే అయిన జనాభాలో సగభాగమైన మహిళల శక్తియుక్తులను సమర్థవంతంగా వినియోగించుకోవడంలో ప్రభుత్వాలు విఫలమైనాయనే చెప్పాలి. మహిళల్ని దేశాభివృద్ధిలో భాగం చేయడానికి అవసరమైన ప్రణాళికలు, పథక రచనలు, పాలసీలు తీసుకురావలసి ఉంది. ఆధునిక డిజిటల్ యుగంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడం, స్వచ్ఛందంగా చొరవ తీసుకోవడం జరుగుతున్నది. లింగ వివక్ష వేళ్లూనుకున్న సమాజంలో మహిళా లోకం వంటింటి కంచెలను తెంచుకొని వీరనారీమణులుగా రక్షణ రంగంతోపాటు మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో కూడా రుజువు చేసుకోవడం చూస్తున్నాం.

దేశ యువ జనాభాకు సరిపోయే ఉద్యోగాలను కల్పించుట అసాధ్యమైన రోజుల్లో పలు ఉపాధుల కల్పన మార్గాలను శోధించాల్సి ఉంటుంది. దేశ ఆర్థికాభివృద్ధిలో మహిళల నైపుణ్యాలను జోడించి స్త్రీశక్తిని సద్వినియోగ పరుచుకోవలసిన సమయం ఆసన్నమైంది. మహిళా సాధికారత, లింగ సమానత్వాలు మానవ హక్కులకు ఊతం ఇవ్వాలి. సమాన అవకాశాలు, సమాన వేతనాలు కల్పించుట ద్వారా మహిళాశక్తిని గౌరవించాలి. సాధికారత, సమానత్వాలే మహిళాభ్యుదయానికి పునాదల్రి. స్త్రీస్త్రీస్త్రీస్త్రీని మహాశక్తిగా, వనితను నైపుణ్య రాశిగా, మగువను విజ్ఞానగనిగా, పడతిని ప్రతిభావం తురాలిగా గుర్తించిన సమాజమే సంక్షేమ పొదరిల్లుగా, సుస్థిరాభివృద్ధి నెలవుగా నిలుస్తుందని తెలుసుకొని మహిళకు మర్యాదను ఇద్దాం, మరో ఆనంద లోకపు దారులు తెరుద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కేంద్ర ప్రభుత్వ రంగ పథకమైన 'బొగ్గు, లిగ్నైట్ అన్వేషణ పథకం' కొనసాగింపుకు కేంద్ర కాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 8:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు జరిగిన ఆర్థిక వ్యవహారాల కాబినెట్ కమిటీ, కేంద్ర ప్రభుత్వ రంగ పథకమైన 'బొగ్గు, లిగ్నైట్ అన్వేషణ పథకం' కొనసాగింపుకు ఆమోదం తెలియజేసింది. 15 వ ఆర్థిక సంఘం నిర్ణయానికి అనుగుణంగా 2021-22 నుంచి 2025-26 దాకా ఈ పథకానికి రూ. 2980 కోట్లు వెచ్చించటానికి అనుమతించిన విషయం తెలిసిందే.

ఈ పథకం కింద బొగ్గు, లిగ్నైట్ కోసం అన్వేషణ ప్రధానంగా రెండు దశల్లో నిర్వహిస్తారు. (తి) ప్రోత్సాహక (ప్రాంతీయ) అన్వేషణ (తితి) కోల్ ఇండియాకు సంబంధించని బ్లాక్ లలో సవివరమైన అన్వేషణ

ఈ ఆమోదం వలన ప్రోత్సాహక (ప్రాంతీయ) అన్వేషణకు రూ, 1650 కోట్లు, కోల్ ఇండియాకు సంబంధించని బ్లాక్ లలో సవివరమైన డ్రిల్లింగ్ పనులకు అన్వేషణకు రూ. 1330 కోట్లు కేటాయిస్తారు. ప్రాంతీయ అన్వేషణ సుమారు 1300 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో, సవివరమైన అన్వేషణ సుమారు 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చేపడతారు.

దేశంలో అందుబాటులో ఉన్న బొగ్గు, లిగ్నైట్ నిల్వల అంచనాకు ఈ అన్వేషణ అవసరం. దీని ఆధారంగా బొగ్గు త్రవ్వకాలకు వివరణాత్మకమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయటం సాధ్యమవుతుంది. ఈ అన్వేషణ సాయంతో రూపొందించే భూగర్భ సమాచార నివేదికలను కొత్త బొగ్గు బ్లాకుల వేలం కోసం వాడతారు. విజయవంతంగా వేలంలో గెలుచుకున్నవారి నుంచి ఆ తరువాత ఖర్చులు రాబడతారు.

సూరినామ్‌లో జరిగిన ప్రజా ఆత్మీయ సమ్మేళనంలో భారతీయ సంతతి వారినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము.

న్యూఢిల్లీ, జూన్ 8:సూరినామ్ పర్యటన ముగింపు సందర్భంగా భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, సూరినామ్‌లో భారత రాయబారి డాక్టర్ శంకర్ బాల చంద్రన్, పరమారిబోలో 2023 జూన్ 6వ తేదీ సాయంతర్ర 6గంటలకు ఏర్పాటు చేసిన ఆత్మీయసమ్మేళనంలో, భారత సంతతి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందుగా, ఇటీవల ఒడిషాలోని బాలసోర్‌లో జరిగిన రైలుప్రమాదంలో మరణించిన వారికి ఆమె రెండు నిమిషాలు మౌనం పాటించారు..

ఈ సందర్భంగా హాజరైన భారత సంతతి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీమతి ద్రౌపది ముర్ము, బౌగోళికంగా ఇండియా , సూరినామ్‌లు వేరు వేరు కావచ్చు కాని ఉభయదేశాలు ఉమ్మడి చరిత్ర, సంస్కృతి కలిగి ఉన్నాయని అన్నారు. సూరినామ్‌కు, సూరినామ్ ప్రజలకు భారత ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం ఉందని ఆమె అన్నారు.

సూరినామ్‌లోని భారత సంతతి ప్రజలు అక్కడి ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్నందుకు తనకు సంతోషంగా ఉందని అన్నారు.

దాదాపు అన్ని రంగాలలో వారు తమ ప్రతిభను కనబరుస్తున్నారని ఆమె అన్నారు. భారత సంతతికి చెందిన సూరినామీ యులు సాధిస్తున్న విజయాలు, సూరినామ్ అభివృద్ధిలో వారి పాత్ర పట్ల ఇండియా ఎంతో గర్వపడుతు న్నదని శ్రీమతి ద్రౌపది ముర్ము అన్నారు.

సూరినామ్ లోని భారత సంతతి ప్రజలు, ఉభయ దేశాల మధ్య స్నేహం, పరస్పర సహకారానికి వారధిగా ఉన్నారని అన్నారు.

వీరు తమ తమ రంగాలలో కష్టపడి పనిచేస్తూ, ఇండియా'సూరినామ్‌ల మధ్య గల ప్రత్యేక బంధాన్ని మరింత దృఢతరం చేయాలని ఆకాంక్షించారు.

ఇవాళ ఇండియా పరివర్తనాత్మక పథంలోసాగుతున్నదని అంటూ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, ఇండియా శరవేగంతో సాగుతున్న ప్రగతికిఅనుగుణంగా నూతన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నదని చెప్పారు.

డిజిటల్ ఆర్థికవ్యవస్థ, నూతన సాంకేతికతలు, వాతావరణ మార్పులు, విజ్ఞానదాయక సమాజంగా ఏర్పడడం వంటి విషయాలలో ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా ఇండియా ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు.

భారతదేశం ఆర్థికంగా శరవేగం తో వుంజుకోవడం ప్రపంచం గుర్తింపును పొందినట్టు ఆమె తెలిపారు.

ఇండియా తన అనుభవాలను పంచుకోవడాని, సూరినామ్ అభివృద్ధికి ఆదేశ ప్రగతికి అండగా నిలవడానికి ఇండియా సిద్ధంగా ఉందని చెప్పారు

అంతకు ముందు, రాష్ట్రపతి, లల్లా రూఖ్ మ్యూజియంను, ఆర్య దేవకర్ మందిర్‌ను, విష్ణుమందిర్‌ను, సందర్శిం చారు.

మహాత్మాగాంధీ విగ్రహానికి రాష్ట్రపతి పుష్పాంజలి ఘటించారు. అలాగే గావెలెన్ హెల్డెన్ 1902 వద్ద ఆమె నివాళులర్పించారు.అనంతరం సాయంత్రం, రాష్ట్రపతి తమ సూరినామ్ , సెర్బియా పర్యటనలో చివరి భాగంగా బెల్‌గ్రేడ్ బయలుదేరి వెళ్లారు.

కేరళ, లక్షద్వీప్‌లలో సాగర్ పరిక్రమ యాత్ర VII దశను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి శ్రీ పర్షోత్తమ్ రూపాలా

న్యూఢిల్లీ, జూన్ 8:కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా, మత్స్యకారులు, చేపల పెంపకందారులు మరియు వివిధ ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కలుసుకోవడానికి ముందుగా నిర్ణయించిన సముద్ర మార్గం ద్వారా మొత్తం దేశంలోని తీర ప్రాంతాలను సందర్శించడానికి "సాగర్ పరిక్రమ" అనే ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మత్స్యకారులు మరియు ఇతర వాటాదారుల ప్రయోజనాల కోసం దేశంలోని మత్స్య రంగాన్ని మరింత మెరుగుపరిచేందుకు వారి సమస్యలు, సూచనల గురించి వారి నుండి నేరుగా వినడానికి వారితో సంభాషించడం లక్ష్యంగా ఈ చొరవ తీసుకోవడం జరిగింది. "సాగర్ పరిక్రమ" మొదటి దశ ప్రయాణం 5 మార్చి 2022న గుజరాత్‌లోని మాండ్వి నుండి ప్రారంభమైంది. ఇప్పటివరకు సాగర్ పరిక్రమ యొక్క ఆరు దశలు పూర్తయ్యాయి. గుజరాత్ తీర ప్రాంతాలు, డామన్ ద దయ్యూ, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక మరియు అండమాన్ ద నికోబార్లలో మంత్రి సందర్శించారు.

సాగర్ పరిక్రమ ఫేజ్-ఎఎఎ మంగళూరు, కాసర్గోడ్, మడక్కర, పల్లిక్కరా, చాలియం, కన్నంగాడు, కోజికోడ్, మాహే (పుదుచ్చేరి), బేపూర్, త్రిసూర్, ఎర్నాకులం, కొచ్చి మరియు దీవుల వంటి ప్రదేశాల సందర్శనలతో సహా కేరళ తీర ప్రాంతాలను మరియు లక్షద్వీప్‌లోని యుటీ పరిపాలనను కవర్ చేస్తుంది. లక్షద్వీప్ ప్రాంతంలో ముఖ్యంగా కవరత్తి, బంగారమాండ్ అగట్టి మొదలైనవి. కేరళ 590 కి.మీ సుసంపన్నమైన తీరప్రాంతాన్ని కలిగి ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో పాటు మత్స్యకారులు మరియు ఇతర వాటాదారుల సామాజిక-ఆర్థిక శ్రేయస్సులో మత్స్య రంగం ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. రాష్ట్రంలో దాదాపు 222 సముద్ర మత్స్యకార గ్రామాలు ఉన్నాయి, ఇక్కడ చేపలు పట్టడం మరియు సంబంధిత అంశాలు అత్యధిక జనాభాకు జీవనోపాధి. కేరళలోని జల జీవవైవిధ్యం, చేపల సంపద 10 లక్షల కంటే ఎక్కువ మంది మత్స్యకారులను ఆర్థికంగా నిలబెట్టింది. వాణిజ్య ఫిషింగ్, ఆక్వాకల్చర్ మొదలైన అనేక అదనపు కార్యకలాపాలకు మద్దతునిస్తోంది. అయితే, లక్షద్వీప్‌లో 4,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాలమైన మడుగు ఉంది. కి.మీ., 20,000 చ.కి.ల ప్రాదేశిక జలాలు. కి.మీ., 4,00,000 లక్షల చదరపు ప్రత్యేక ఆర్థిక మండలి (ఈఈజెడ్). కిలోమీటర్లు మరియు సుమారు 132 కిలోమీటర్ల తీర రేఖ, లక్షద్వీప్ యొక్క యుటీ చుట్టూ ఉన్న సముద్రం పెలాజిక్ ఫిషరీ వనరులతో ముఖ్యంగా ట్యూనా చేపల వనరులతో సమృద్ధిగా ఉంది. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా, మత్స్య, పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్. ఎల్ మురుగన్, కేరళ ప్రభుత్వం మత్స్య శాఖ మంత్రి శ్రీ సాజీ చెరియన్, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన మత్స్య శాఖ సీనియర్ అధికారులు, లక్షద్వీప్ యుటీ పరిపాలన యంత్రాంగం, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్, ఇండియన్ కోస్ట్ గార్డ్, ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు మరియు మత్స్యకారుల ప్రతినిధులు 2023 జూన్ 8 నుండి 12వ తేదీ వరకు కేరళ మరియు లక్షద్వీప్ యుటీలోని సాగర్ పరిక్రమ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సాగర్ పరిక్రమ కార్యక్రమాల సమయంలో ప్రగతిశీల మత్స్యకారులకు, మత్స్యకారులు మరియు చేపల పెంపకందారులు, యువ మత్స్య పారిశ్రామికవేత్తలు మొదలైన వారికి ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకం (పి.ఎం.ఎం.ఎస్.వై), కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) సంబంధించిన సర్టిఫికెట్లు/ఆంక్షలు అందజేయబడతాయి. పి.ఎం.ఎం.ఎస్.వై పథకం, యుటీ పథకాలు, ఇ-శ్రమ్, ఎఫ్ఐడీఎఫ్, కేసీసీ మొదలైన వాటిపై సాహిత్యం ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, వీడియోలు మరియు పథకాల విస్తృత ప్రచారం కోసం మత్స్యకారులలో జింగిల్స్ ద్వారా డిజిటల్ ప్రచారాల ద్వారా ప్రాచుర్యం అందిందచేలా చర్యలు తీసుకోనున్నారు. సాగర్ పరిక్రమ ప్రభుత్వంచే అమలు చేయబడిన మత్స్య సంబంధిత పథకాలు/కార్యక్రమాలపై సమాచారాన్ని వ్యాప్తి చేయడం, ఉత్తమ పద్ధతులను ప్రదర్శించడం, బాధ్యతా యుతమైన మత్స్య సంపదను ప్రోత్సహించడం, మత్స్యకారుల ందరితో మరియు సంబంధిత వాటాదారులతో సంఘీభావాన్ని ప్రదర్శించడంలో సహకరిస్తోంది. రాబోయే సాగర్ పరిక్రమ దశలు మత్స్యకారుల ఆందోళనలను పరిష్కరించడానికి ప్రభావవంతమైన ప్రయత్నాలను ప్రేరేపిస్తాయి. వారి అభివృద్ధి కోసం పి.ఎం.ఎం.ఎస్.వై మరియు కేసీసీ సహా పలు పథకాలను పొందడంలో వారిని ప్రోత్సహిస్తాయి.

సుపరిపాలన, సేవ, పేదల సంక్షేమం లక్ష్యంగా కార్యక్రమాలు అమలు- జ్యోతిరాదిత్య ఎం. సింధియా

న్యూఢిల్లీ, జూన్ 8:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం, మార్గదర్శకత్వంలో పౌర విమానయాన రంగం ప్రగతి పథంలో నడుస్తున్నదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గత తొమ్మిదేళ్ల కాలంలో సాధించిన విజయాలను శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా ఈరోజు న్యూఢిల్లీలో వివరించారు."గతంలో విమాన ప్రయాణం కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితం అయ్యింది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో విమాన ప్రయాణం ఇప్పుడు సామాన్య లకు అందుబాటులోకి వచ్చింది" అని ఆయన అన్నారు.

ప్రపంచంలో 3వ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా భారతదేశం గుర్తింపు పొందింది అని మంత్రి తెలిపారు. దేశంలో 2014లో దేశీయ ప్రయాణీకుల సంఖ్య 60 మిలియన్లు గా ఉంది ప్రయాణీకుల సంఖ్య కోవిడ్-19 కి ముందు రెట్టింపు అయి 2020లో 143 మిలియన్లకు చేరుకుంది. అంతర్జాతీయ ప్రయాణీకుల సంఖ్య 43 మిలియన్ల నుంచి 64 మిలియన్లకు పెరిగింది (దాదాపు 50% పెరుగుదల). కోవిడ్-19 ప్రభావం ఉన్నప్పటికీ విమానాల సంఖ్య పెరిగింది. 2014లో 400 గా ఉన్న విమానాల సంఖ్య 2023 నాటికి 723 కి చేరింది.

2014 నాటికి దేశంలో 74 విమానాశ్రయాలు మాత్రమే పనిచేస్తున్నాయి. తొమ్మిదేళ్ల కాలంలో మార్చి 2023 నాటికి ప్రభుత్వం మరో 74 విమానాశ్రయాలు/హెలికాప్టర్/వాటర్ ఏరోడ్రోమ్‌లను ప్రారంభించింది. దేశంలో మొత్తం 220 విమానాశ్రయా లు/హెలికాప్టర్/వాటర్ ఏరోడ్రోమ్‌లు ఏర్పాటు కావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది.

కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన చర్యల వల్ల గత 9 సంవత్సరాల 11 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు ప్రారంభమయ్యాయి.ఉడాన్ పథకం కింద దేశంలో విమాన సేవలు ప్రారంభించడానికి 25 వాటర్ ఏరోడ్రోమ్‌లు, 40 హెలిప్యాడ్‌లతో సహా 180 ఆర్ సీఎస్ విమానాశ్రయాలను ప్రభుత్వం గుర్తించింది. గుర్తించిన 1152 ఆర్ సీఎస్ మారాలో ప్రస్తుతానికి 475 విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. 9 హెలిపోర్ట్‌లు, 2 వాటర్ ఏరోడ్రోమ్‌లతో సహా 74 విమానాశ్రయాల ద్వారా సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆర్ సీఎస్ ఉడాన్ పథకం కింద 121.67 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారు. ఆర్ సీఎస్ ఉడాన్ సేవల నిర్వహణ కోసం ఎంపిక చేసిన ఎయిర్‌లైన్ ఆపరేటర్లకు 11.4.2023 నాటికి 2585.25 కోట్లు విడుదల య్యాయి. హెలికాప్టర్ మార్గాల కోసం పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఉడాన్ 5.1 ను ప్రత్యేకంగా ప్రారంభించింది.

జూన్ 2016 లో దేశంలో 29 శిక్షణా కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. కొత్తగా 35 కేంద్రాలు ఏర్పాటు కావడంతో దేశంలో శిక్షణ కేంద్రాల 54 బేస్‌లతో 35కి పెరిగింది. డిసెంబర్, 2023 నాటికి మరో 9 కేంద్రాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. దీంతో దేశంలో శిక్షణ కేంద్రాల సంఖ్య 63 కి చేరుకుంటుంది. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం మధ్య కాలంలో విమానాల ద్వారా రవాణా అయిన సరుకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో 25.27 లక్షల ఎంటీ సరుకులు రవాణా అయ్యాయి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో 33.28 లక్షల ఎంటీ సరుకులు రవాణా అయ్యాయి. సరుకు రవాణా 5.66% పెరిగింది.ఏఏఐ నిర్వహిస్తున్న 24 విమానాశ్రయాలు, మరియు 6 జేవీ /పీపీపీ విమానాశ్రయాలలో సరుకు రవాణా సౌకర్యాలు ఉన్నాయి.

దేశీయ విమాన ప్రయాణికుల కోసం డిజి యాత్ర ప్రారంభించబడింది. డిజి యాత్ర విమానాశ్రయాలలో అవాంతరాలు లేని ఆరోగ్య ప్రమాద రహిత ప్రక్రియను ప్రయాణికులకు అందించడానికి డిజి యాత్ర విధానం ప్రారంభమయ్యింది. ప్రపంచ ప్రమాణాల మేరకు డిజి యాత్ర 2022 డిసెంబర్ 1న 3 విమానాశ్రయాలు (ఢిల్లీ, బెంగళూరు ,వారణాసిలో 2023 మార్చిలో 4 విమానాశ్రయాలలో (హైదరాబాద్, కోల్‌కతా, పూణె , విజయవాడ) ప్రారంభమయింది. త్వరలో డిజి యాత్ర దేశంలోని వివిధ విమానాశ్రయాలలో అమలులోకి వస్తుంది.

విమాన చార్జీల అంశంపై అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ 2 రోజుల క్రితం ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో జరిపిన సమావేశం ధరలను తగ్గించడానికి దారితీసిందని తెలియజేశా రు.దుంధృష్టకర ఒడిశా విషాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఉచిత రవాణా సౌకర్యం అందించాలని విమానయాన సంస్థలకోరామని మంత్రి తెలిపారు.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నియంత్రణ పాత్ర కాకుండా సౌకర్యాల కల్పన పాత్ర నిర్వహిస్తోందని మంత్రి వివరించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశం అంతటా, ముఖ్యంగా ఈశాన్య ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రకృతి దృశ్యాన్ని పునర్ నిర్వచించారు : కేంద్ర సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్

న్యూఢిల్లీ, జూన్ 8:కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, ఎలక్ట్రానిక్స్, ఐ.టీ. శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ఈరోజు త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తల సమీపంలోని చరిపరా వద్ద ఉన్న అంతర్జాతీయ రైల్వే స్టేషన్ ప్రాజెక్టును సందర్శించి, దాని పురోగతిని సమీక్షించారు.

ఇంజనీరింగ్ అద్భుతంగా పరిగణించబడే ఈ ప్రాజెక్టు, ఈశాన్య ప్రాంతాల నుండి కోల్‌కతాకు ప్రయాణ సమయాన్ని సగానికి తగ్గించి, త్రిపుర, ఈశాన్య ప్రాంతాలకు ఆర్థిక కారిడార్ గా మారడంతో పాటు, ఆర్థికాభివృద్ధి, పర్యాటక, వాణిజ్యాలను ఉత్ప్రేరక పరుస్తుంది.

ఈ సందర్భంగా శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, "ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ భారతదేశం అంతటా మౌలిక సదుపాయాల ముఖ చిత్రాన్ని పునర్ నిర్వచించారు. ముఖ్యంగా ఈశాన్య ప్రాంతంలో త్రిపుర, ఈశాన్య ప్రాంతాల జీవన సౌలభ్యం, ఆర్థిక అవకాశాలను మెరుగుపరుస్తుంది." అని పేర్కొన్నారు.

త్రిపురలో మూడు రోజుల పర్యటన నిమిత్తం మంత్రి సోమవారం అగర్తల చేరుకున్నారు. తమ పర్యటన సందర్భంగా ఆయన వివిధ వర్గాల ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి, తెలుసుకున్నారు. నైపుణ్యాభివృద్ధి శాఖ డైరెక్టర్ శ్రీ సంజయ్ చక్రవర్తి తో సమావేశమై, రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి చేపడుతున్న ప్రయత్నాలను సమీక్షించారు. మార్కెట్ అనుసంధానాలు, సామర్థ్య నిర్మాణానికి అవకాశాలు, స్వయం సహాయక సంఘాల కోసం తీసుకున్న కార్యక్రమాలకు సంబంధించిన సవాళ్ళ గురించి, వారు చర్చించారు.

కేంద్ర సహాయ మంత్రి తన పర్యటనలో భాగంగా, మేఘావుల బృందంతో కూడా సంభాషించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ యొక్క విక్షిత్ భారత్ విజన్ తో పాటు, ప్రజల సంక్షేమం కోసం ఆయన ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వారితో పంచుకు న్నారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వం ఏ విధంగా అవిశ్రాంతంగా కృషి చేస్తోందో కూడా వారికి వివరించారు.

"2014 సంవత్సరానికి ముందు ఈశాన్య ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. రహదారులు, రైల్వే లేదా విమాన అనుసంధానత లేనందున పెట్టుబడిదారులు ఈ ప్రాంతానికి దూరంగా ఉండేవారు. ఈ రోజు, ఈ ప్రాంతం, దేశంలోని ఇతర ప్రాంతాల మాదిరిగానే అనుసంధానించబడి ఉంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ హయాంలో గత తొమ్మిదేళ్లలో ఈ ప్రాంతం గొప్ప పురోగతి సాధించింది. విదేశాలు సైతం మనతో పాలుపంచుకోవడానికి ఆసక్తిగా ఉన్నాయి." అని శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ వివరించారు.

కేంద్ర మంత్రి తన ఇతర కార్యక్రమాల్లో భాగంగా, అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి శ్రీమతి తనూజ్ సాహా ని కలిశారు. కార్మికుల గౌరవాన్ని పెంపొందించినందుకు వారు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి తిరిగి ఈ సాయంత్రం మంత్రి ఢిల్లీ చేరుకోనున్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మంత్రివర్గంలో మంత్రి అయిన తర్వాత శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ త్రిపురలో అధికారికంగా పర్యటించడం ఇది రెండవ సారి. గతంలో ఆయన 2022 ఆగస్టులో త్రిపురలో పర్యటించి, తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి.. ఎఐటియుసి

తెలంగాణలో ప్రభుత్వ వైద్యం పేద ప్రజల ప్రాణాలకు ప్రమాదం

– గాంధీ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల పేద యువకుడి చెయ్యి స్పర్శ లోపం

–ఫిబ్రవరి 3 నెలలు ఆసుపత్రిలో ఉంచి ఆన్ లీవ్ పై ఇంటికి పంపిన వైద్యులు..

–న్యాయం చేయాలని మంత్రి హరీష్ రావు, కేటీఆర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గార్లను సంప్రదించిన పట్టించుకోని వైనం.

–ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి, 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.

– బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్

హైదరాబాద్ జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలో ప్రభుత్వ వైద్యం పేద ప్రజలకు పెనుభూతంగా మారిందని బిఎస్పి రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో కెసిఆర్ గారు మండ లానికి ఒక వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటించిన విషయం కేవలం మాటలు హామీలు గాని మిగిలిపోయిందని, కమిషన్ల కోసం కోట్ల రూపాయల ప్రజా ధనంతో అవినీతి చేసి దాదాపు 5లక్షల కోట్లు సంపాదించిన కెసిఆర్ గారి కుటుం బం వైద్య వ్యవస్తపై మాత్రం చిత్తశు ద్ధి లేదని, రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుప త్రిలలో కనీసం మౌలిక సదుపాయాలు కరువు అయినాయని, వైద్యుల నిర్లక్ష్యం వల్ల పేద ప్రజల ప్రాణాలకు ప్రమాదాలు ఎదురవుతున్నాయని దుయ్యబట్టారు.

వైద్యుల నిర్లక్ష్యం వల్ల:

కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామంలో గడ్డం రజనీకాంత్ అనే యువకుడు ఆరోగ్యం బాగోలేక ఫిబ్రవరి 6వ తేదీన హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరినాడు, కానీ అక్కడ వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఐవి కానల్ పెట్టడం విఫలమై ఎడమ చేయి పూర్తిగా పనిచేయడం లేదు. సర్జరీ చేసిన కూడా ఉపయోగం లేకుండా పోయింది. ఫిబ్రవరి 12 తారీఖు రోజు జరిగిందని తెలిపారు.ఫిబ్రవరి 12 నుంచి మే 28 వరకు దాదాపు మూడు నెలలు ఆసుపత్రిలో ఉన్నారు, డిశ్చార్జ్ చేయకుండా ఆన్ లీవ్ పై ఇంటికి పంపించారు. ఈ యువకుడి చెయ్యి పూర్తిగా పని చేయడం లేదు, ఒకవేళ అది నయం కావాలంటే దాదాపు ఆరు సంవత్సరాలు పడుతుంది అని వైద్యులు చెబుతున్నారు, చాలా నిరుపేద కుటుంబం, యువకుడు పనిచేస్తూనే వాళ్ళ కుటుంబం గడుస్తుంది, ఈ విషయంపై మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ దృష్టికి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకెళ్లిన కూడా వారు పట్టించుకోలేదు.. ఈరోజు గాంధీ ఆసుపత్రి నుంచి ఆన్ లీవ్ లో వచ్చిన గడ్డం రజనీకాంత్ ను వారి స్వగృహంలో పరామర్శించిన జక్కని సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం పేద ప్రజలకు పెనుభూతంగా మారిందని, రజనీకాంత్ చెయ్యి స్పర్శ లోపించడం దానిపైన చర్యలు తీసుకోవాలని మంత్రులు హరీష్ రావు కేటీఆర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్లు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడం బాధాకరమని, మెరుగైన వైద్య సదుపాయాల అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్ల వ్యవహరించడం వల్ల అనేకమంది ప్రాణాలు పోతున్నాయని, రాష్ట్రంలోనే అతిపెద్ద ఆసుపత్రి అయిన గాంధీ ఆసుపత్రిలో ఇలాంటి వ్యవహారం చోటు చేసుకోవడం నిజంగా బాధాకర మని, వెంటనే ప్రభుత్వం స్పందించి విషయంపై దర్యాప్తు చేసి నిర్లక్ష్యానికి గురిచేసిన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆ యువకుడికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జ్ కుమ్మరి సంపత్, మండల అధ్యక్షులు దేవునూరి భాస్కర్, అడ్వకేట్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యం.. సీఎం జగన్

అమరావతి, జూన్ 8:రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే లక్ష్యమని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ లక్ష్యంతో చిన్న మున్సిపాలిటీల్లోనూ చెత్త సేకరణకు పర్యావరణహితంగా ఉండే విద్యుత్తు ఆటోలను (ఈ?ఆటోలను) ఇవాళ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సీఎం వైయస్ జగన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు. ఆటోల నిర్వాహణపై డ్రైవర్లను, అధికారులను అడిగి సీఎం వైయస్ జగన్ వివరాలు తెలుసుకున్నారు. రూ.4.10 లక్షల విలువైన 516 ఈ?ఆటోలను మొత్తం రూ.21.18 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటిని 36 మున్సిపాల్టి లకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ ఆటో సామర్థ్యం 500 కిలోలు అని, మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తూ 'ఈ-ఆటోల' డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72 కోట్లతో 123 మున్సిపాలిటీల్లోని 40 లక్షల కుటుంబాలకు తడి, పొడి, హానికర వ్యర్థాల సేకరణకు నీలం, ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లోని 120 లక్షల చెత్త బుట్టలను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. గ్రేడ్?1 ఆపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు 2,525 పెట్రోల్, డీజిల్, సీఎన్జీ గార్బేజ్ టిప్పర్లను వినియోగిస్తోందన్నారు. అలాగే గుంటూరు, విశాఖపట్నంలలో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు ప్రారంభించిందన్నారు. త్వరలో రోజుకు 400 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో మరో ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా 5వ రాష్ట్ర ఆహార భద్రతా సూచికను ఆవిష్కరించిన డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, జూన్ 8:ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని 2023 జూన్ 7 (బుధవారం) న విజ్ఞాన్ భవన్ లో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించడం ద్వారా ఆహార భద్రత ,ఆవిష్కరణల పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్ పి సింగ్ బఘేల్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఆహార భద్రతకు సంబంధించిన ఆరు విభిన్న అంశాల్లో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పనితీరును మదింపు చేసే 5వ స్టేట్ ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్ (ఎస్ఎఫ్ఎస్ఐ)ను ఆవిష్కరించారు. ఇంటరాక్టివ్ సెషన్ లో భాగంగా ఈ ఇండెక్స్ ను విడుదల చేసారు. 2018-19 లో ప్రారంభమైన ప్రారంభించిన ఎస్ఎఫ్ఎస్ఐ ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడం, దేశవ్యాప్తంగా ఆహార భద్రతా పర్యావరణ వ్యవస్థలో సానుకూల మార్పును ప్రేరేపించడం, అంతిమంగా నివాసితులందరికీ సురక్షితమైన , ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు సాధించిన విజయాలను గుర్తించిన డాక్టర్ మన్సుఖ్ మాండవీయ 2022-23 సంవత్సరానికి గాను ర్యాంకుల ఆధారంగా విజేతలను సత్కరించారు. పెద్ద రాష్ట్రాలలో కేరళ మొదటి స్థానంలో నిలవగా, పంజాబ్, తమిళనాడు తరువాతి స్థానాలలో ఉన్నాయి. చిన్న రాష్ట్రాలలో గోవా అగ్రస్థానంలో నిలవగా, మణిపూర్, సిక్కిం రాష్ట్రాలు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.కేంద్రపాలిత ప్రాంతాల్లో జమ్ముకశ్మీర్, ఢిల్లీ, చండీగఢ్ వరుసగా మొదటి, రెండు, మూడు ర్యాంకులు సాధించాయి. రాష్ట్ర ఆహార భద్రతా సూచిక స్కోర్ లలో గణనీయమైన మెరుగుదల ప్రదర్శించిన రాష్ట్రాలను కూడా డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రశంసించారు.

అంతేకాక, జిల్లాలకు ఈట్ రైట్ ఛాలెంజ్ – ఫేజ్ 2 విజేతలను కేంద్ర ఆరోగ్య మంత్రి సత్కరించారు. ఆహార వాతావరణాన్ని మెరుగుపరచడానికి ,ఆహార భద్రతపై అవగాహన పెంచడానికి ప్రణాళికలను అమలు చేయడంలో ఈ జిల్లాలు అసాధారణ కృషిని ప్రదర్శించాయి.

అసాధారణ ఫలితాలు సాధించిన జిల్లాలు చాలా వరకు తమిళనాడు, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ఉన్నాయి. పాల్గొన్న 260 జిల్లాలలో, 31 జిల్లాలు విజయవంతంగా 75% లేదా అంతకంటే ఎక్కువ స్కోరును సాధించాయి.

భారత స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవం, అలాగే అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎఫ్ఎస్ఎస్ఏఐ దేశవ్యాప్తంగా ఈట్ రైట్ మిల్లెట్స్ మేళాలను నిర్వహించింది. ఈ మేళాలు దేశంలో వంటకాల వైవిధ్యాన్ని, అలాగే చిరుధాన్యాల వంటకాలను ప్రదర్శించడానికి వేదికలుగా ఆవిర్భవించాయి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు చేసిన కృషికి గుర్తింపుగా, జిల్లాల్లో రైట్ మిల్లెట్స్ మేళాలను విజయవంతంగా నిర్వహించిన రాష్ట్రాలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

దేశవ్యాప్తంగా ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించేలా వచ్చే మూడేళ్లలో 25 లక్షల మంది ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు ఎఫ్ఎస్ఎస్ఏఐ శిక్షణ ఇస్తుందని డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రకటించారు. ఆహార భద్రత, పరిశుభ్రత, పౌష్టికాహారం కోసం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా 100 ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. "ఆహార నాణ్యత ఆరోగ్యంలో భాగం" అని డాక్టర్ మాండవీయ అన్నారు..

సైంటిఫిక్ కమిటీ, సైంటిఫిక్ ప్యానెల్స్ సభ్యులు చేసిన అమూల్యమైన కృషిని డాక్టర్ మన్సుఖ్ మాండవీయ హృదయపూర్వకంగా అభినందించారు.

ఆహార భద్రతకు సంబంధించి సాక్ష్యాధారిత విధానాలు, నిబంధనలను రూపొందించడంలో వారి పాత్ర ఎంతో కీలకమని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ గౌరవ నిపుణుల నైపుణ్యం ,సిఫార్సులు అభివృద్ధి చెందుతున్న నవాళ్లను పరిష్కరించడానికి , దేశవ్యాప్తంగా అత్యున్నత ఆహార భద్రతా ప్రమాణాలను నిర్ధారించడానికి సమర్థవంతమైన వ్యూహాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాయి. ఆహార భద్రతా నిబంధనలు, అలాగే ప్రమాణాలు నిర్ణయించే ప్రక్రియకు సంబంధించి శాస్త్రీయ నిపుణులు ఆలోచనాత్మక చర్చలు, సంప్రదింపులలో పాల్గొనడానికి ఈ సమావేశం ఒక వేదికను అందిస్తుంది,, అన్నారు. దేశానికి ఆహార భద్రతా ప్రమాణాలను నిర్ణయించడంలో, ఆహారం, జీవనశైలి, ఆహార ఉత్పత్తుల కాలానుగుణత పరంగా మన స్వంత సంప్రదాయాలు ,వారసత్వాన్ని పరిశీలించాలని, తద్వారా ప్రపంచంలో మనదైన స్వంత ఆహార ప్రమాణాలను నిర్ణయించవచ్చని మంత్రి అన్నారు.

ర్యాపిడ్ ఫుడ్ టెస్టింగ్ కిట్ (రాఫ్ట్) పోర్టల్ సహా ఎఫ్ఎస్ఎస్ఏఐ చేపట్టిన పలు వినూత్న చొరవలను డాక్టర్ మాండవీయ ఆవిష్కరించారు. ఈ పోర్టల్ రాఫ్ట్ పథకం కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, పారదర్శకత , జవాబుదారీతనాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

దరఖాస్తుదారులు ఇప్పుడు ఆన్ లైన్ లో ఆమోదం కోసం సౌకర్యవంతంగా దరఖాస్తు చేసుకోవచ్చు. అప్లికేషన్ ప్రాసెసింగ్ నుండి సర్టిఫికేట్ జారీ , రెన్యువల్ వరకు అన్ని దశలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిర్వహించవచ్చు.

ఈ డిజిటలైజేషన్ ఫుడ్ టెస్టింగ్, స్క్రీనింగ్, నిఘా ప్రయోజనాల కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడాన్ని ప్రోత్సహించడానికి 2019 లో ప్రారంభించిన రాఫ్ట్ పథకం కాగిత రహిత నిర్వహణను ప్రోత్సహిస్తుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆహార భద్రతా పద్ధతులను పెంపొందించడానికి రూపొందించిన మూడు మాన్యువల్స్ ను కేంద్ర ఆరోగ్య మంత్రి విడుదల చేశారు. ఆహారాలు- చేపలు ,చేపల ఉత్పత్తుల విశ్లేషణ పద్ధతుల మాన్యువల్, ఆహార పదార్థాల విశ్లేషణ పద్ధతుల మాన్యువల్ – తృణధాన్యాలు , తృణధాన్యాల ఉత్పత్తులు – 2 వ ముద్రణ,ఆహారాలు- పానీయాల విశ్లేషణ పద్ధతుల మాన్యువల్: టీ, కాఫీ ,చికోరీ ఇందులో ఉన్నాయి.

ఆహార విశ్లేషణలో తాజా సాంకేతిక పురోగతికి అనుగుణంగా, ఆహార ఉత్పత్తుల భద్రత ,నాణ్యతను నిర్ధారించడానికి ఈ మాన్యువల్స్ ను రూపొందించారు. ఆహార వ్యాపారాలు, నియంత్రణ అధికారులు వినియోగదారులతో సహా ఆహార పరిశ్రమ లోని భాగస్వాములు ఈ మాన్యువల్స్ లో అందించిన విలువైన మార్గదర్శకత్వం నుండి ప్రయోజనం పొందుతారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ బఘేల్ విజేతలను అభినందిస్తూ అవార్డులు కేవలం సర్టిఫికెట్లకే పరిమితం కాకుండా పెద్ద ప్రభావాన్ని చూపుతాయన్నారు. 'మీరు ఇంకా పెద్ద పని చేయడానికి ముందుకు వెళ్ళేటప్పుడు ఇది మీపై మరింత బాధ్యతను ఉంచుతుంది' అన్నారు. ఆహార భద్రత ప్రాముఖ్యతపై ఆయన మాట్లాడుతూ..

'ఎంత మారుమూల ప్రాంతం అయినా ఫాస్ట్ ఫుడ్ స్టాల్స్ ఉన్నాయని, అందువల్ల మన పౌరుల ఆరోగ్యాన్ని నిర్ధారించడంలో ఆహార భద్రతా ప్రమాణాలకు హామీ ఇవ్వడం మరింత ముఖ్యమని' అన్నారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి ఆరాధన పట్నాయక్,ఎఫ్ఎస్ఎస్ఏఐ సిఇఒ,శ్రీ జి.కమల వర్ధనరావు, అడ్వైజర్ (సైన్స్ అండ్ స్టాండర్డ్స్, కోడెక్స్), ఎఫ్ఎస్ఎస్ఏఐ,డాక్టర్ హరీందర్ సింగ్ ఒబెరాయ్, ఇంకా

ఎఫ్ఎస్ఎస్ఏఐ కు చెందిన సైంటిఫిక్ కమిటీ , సైంటిఫిక్ ప్యానెల్స్ ప్రముఖ సభ్యులు, రాష్ట్ర ఆహార భద్రతా విభాగాలు మునిసిపల్ కార్పొరేషన్లు / స్మార్ట్ సిటీ కార్యాలయాల నుండి సీనియర్ అధికారులు, ఆహారం , పోషకాహార నిపుణులు, అభివృద్ధి ఏజెన్సీలు, ఆహార వ్యాపారాలు , ఎఫ్ఎస్ఎస్ఏఐ ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఢిల్లీలోని హైబ్రిడ్ ఫార్మాట్ అంతర్జాతీయ సౌర కూటమి స్థాయి సంఘం ఎనిమిదో సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 8:అంతర్జాతీయ సౌర కూటమి (ఐ.ఎస్.ఏ) స్థాయి సంఘం ఎనిమిదవ సమావేశం 2023 జూన్, 6వ తేదీన న్యూ ఢిల్లీ లో ఐ.ఎస్.ఏ. ప్రస్తుత అధ్యక్షుడు, భారత విద్యుత్ శాఖ మంత్రి హోదాలో కేంద్ర విద్యుత్, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్.కె. సింగ్ అధ్యక్షతన జరిగింది. ఐ.ఎస్.ఏ. అసెంబ్లీ సహా అధ్యక్ష హోదాలో ఉన్న ఫ్రెంచ్ రిపబ్లిక్ ఈ సమావేశానికి సహ అధ్యక్షత వహించింది. సభ్య దేశాల ప్రతినిధులు కొందరు ఢిల్లీలో వ్యక్తిగతంగా హాజరు కాగా, మరికొందరు దృశ్య మాధ్యమం ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఐ.ఎన్.ఏ. సభ్య దేశాల్లో ఐ.ఎస్.ఏ. ప్రదర్శన ప్రాజెక్టుల గురించి; ఐ.ఎన్.ఏ. సోలార్ టెక్నాలజీ అప్లికేషన్ రిసోర్స్ సెంటర్ (ఎన్.టి.ఏ.ఆర్-సి) గురించి; ఐ.ఎస్.ఏ. సోలార్-ఎక్స్ స్టార్ట్ అప్ ఛాలెంజ్ గురించి; ఐ.ఎస్.ఏ. సోలార్ ఫైనాన్స్ సౌకర్యం; ఐ.ఎస్.ఏ. స్థాయి సంఘం తొమ్మిదవ సమావేశానికి సన్నాహాలతో పాటు, ఐ.ఎస్.ఏ. అసెంబ్లీ ఆరవ సమావేశానికి సన్నాహాల గురించి, ఐ.ఎస్.ఏ. స్థాయి సంఘం ఎనిమిదవ సమావేశం చర్చించింది.

అంతర్జాతీయ సౌర కూటమి అధ్యక్ష హోదాలో, కేంద్ర విద్యుత్, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్.కె. సింగ్ ప్రారంభోపన్యాసం చేస్తూ, శక్తి పరివర్తన ఆవశ్యకత ఇప్పుడు స్థిరమైన ప్రశ్న అని పేర్కొన్నారు. "ప్రపంచానికి శక్తి పరివర్తన అవసరమా అనేది ఇప్పుడు ప్రశ్నే కాదు. అందుకు బదులుగా, ఇప్పుడు దాన్ని ఎలా సాధించాలి, ఎంత త్వరగా సాధించాలి అనేదే ప్రశ్న. ప్రత్యామ్నాయ శక్తి వనరుగా పునరుత్పాదక ఇంధనాల వేగవంతమైన వృద్ధితో కొత్త ప్రపంచ ఇంధన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోంది." అని ఆయన వివరించారు.

పునరుత్పాదక శక్తి ని పరివర్తన చేయడంలో ప్రపంచం సాధించిన విజయంలో సౌరశక్తి అభివృద్ధి కీలక పాత్రను మంత్రి నొక్కిచెప్పారు. "శక్తి పరివర్తన సాధించడానికి ప్రధాన సహకారాలలో సౌరశక్తి అభివృద్ధి ఒకటి. గత దశాబ్దం నుండి మొత్తం ప్రపంచ సౌర పి.వి. సామర్థ్యం సుమారు గా 942 గిగా వాట్స్ కి చేరుకుంది. కొత్త సామర్థ్యం గల ఇన్‌స్టాలేషన్లతో 2021 సంవత్సరంలో సోలార్ పి.వి. మార్కెట్ మొత్తం ది175 గిగా వాట్స్ రికార్డు స్థాయి స్ట్రీక్ ను కొనసాగించింది. ప్రతి సంవత్సరం, ప్రపంచం నెట్ జీరో వైపు కదులుతున్న నేపథ్యంలో పునరుత్పాదక ఇంధనంగా సౌర శక్తి ఉత్పత్తి సాంకేతికత క్రమంగా అభివృద్ధి చెందుతోంది." అని ఆయన వివరించారు.

పంపిణీ చేసిన శక్తి ప్రదేశంలో సోలార్ పి.వి. సాంకేతికత మరిన్ని అప్లికేషన్లను కనుగొనడం ద్వారా సౌరశక్తి కి చెందిన ఈ వృద్ధి సమ్మిళిత మవుతుందని మంత్రి పేర్కొన్నారు. "సోలార్ పి.వి., ఆగ్రో పి.వి., ఫ్లెక్సిబుల్, ఉపరితల సమీకృత సౌర ఘటాల ఉత్పాదక వినియోగ అనువర్తనాలు సౌర పి.వి. సాంకేతికతను అమలు చేయడానికి కొత్త మార్గాలను తెరుస్తూనే ఉన్నాయి." అని కూడా ఆయన పేర్కొన్నారు.

వాతావరణ చర్య తీసుకోవడానికి మానవాళికి పరిమిత సమయం మిగిలి ఉంది, గ్రీన్ ఎనర్జీ కోసం మరిన్ని నిధులు అవసరం: ఐ.ఎస్.ఏ. అధ్యక్షుడు

ప్రపంచ సౌరశక్తి పరివర్తన దిశగా ఐ.ఎస్.ఏ. నిర్విరామంగా కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. బ్యాంకింగ్ సౌర ప్రాజెక్టుల అభివృద్ధికి, ఫైనాన్సింగ్ వెహికల్ ద్వారా ఫైనాన్సింగ్ ను ప్రోత్సహించడానికి సోలార్ ఫైనాన్స్ ఫెసిలిటీ తో సహా ఐ.ఎస్.ఏ. కార్యక్రమాలు అందించిన సహకారం గురించి; తయారీదారులు, సరఫరాదారులు, పెట్టుబడిదారులకు సౌర అంకురసంస్థలు అందుబాటులోకి తీసుకు రావడంలో సోలార్-ఎక్స్ గ్రాండ్ ఛాలెంజ్ సహాయం చేయడం గురించి; శిక్షణా కేంద్రాలు, స్పెసిఫికేషన్ మరియు ప్రమాణాల అభివృద్ధి కోసం శిక్షణా కేంద్రాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా పనిచేయడానికి, సౌర శక్తి ప్రాజెక్టులపై ప్రభుత్వాలకు, ప్రైవేటు రంగానికి మద్దతు ఇవ్వడానికి సమాచార కేంద్రాలుగా సోలార్ టెక్నాలజీ అప్లికేషన్ రిసోర్స్ సెంటర్లు పనిచేయడం గురించి; అదేవిధంగా, ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్తు అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో చేపట్టిన "వన్-నన్-వన్- వరల్డ్-వన్-గ్రిడ్-ఇనిషియేటివ్" గురించి ఆయన వివరించారు.

ఐ.ఎన్.ఏ. తో పాటు, సభ్య దేశాల సహకారం కోసం అవకాశాలు వాస్తవానికి అపరిమితంగా ఉన్నాయని మంత్రి, ఐ.ఎన్.ఏ. అధ్యక్షుడు పేర్కొంటూ, వ్యవసాయం, ఆరోగ్యం, రవాణా, బ్యాటరీ నిల్వ, తాపన, శీతలీకరణ, గ్రీన్ హైడ్రోజన్ వంటి బహుళ రంగాలలో సోలార్ అప్లికేషన్లను వినియోగించే తొమ్మిది చర్యల ద్వారా హరిత, మరింత స్థిరమైన ప్రపంచానికి సంస్థ గణనీయంగా దోహదపడుతుందని తెలియజేశారు.

పర్యావరణానికి సవాలు అనేది ఇప్పుడు మరింత అత్యవసరంగా మారుతున్నదని, ఈ సవాలును ఎదుర్కోవటానికి మానవాళికి మిగిలి ఉన్న సమయం చాలా పరిమితంగా ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. "చాలా తక్కువగా అభివృద్ధి చెందిన దేశాలకు స్వచ్ఛమైన ఇంధనాన్ని పొందేందుకు, శక్తి పరివర్తనను పొందడానికి మనం సహాయం చేయనంత వరకు మనం ఈ సవాలును ఎదుర్కోలేము. ఈ విషయాన్ని దశాబ్దాల క్రితమే గుర్తించినప్పటికీ, ముందుకు రావడానికి మనం ఎటువంటి ముగింపును చూడలేదు. ప్రపంచం "నెట్ జీరో" స్థాయికి చేరుకోవాలంటే, కేవలం కొన్ని దేశాలు మాత్రమే ఆ స్థాయిని చేరుకుంటే సరిపోదు. ఇందుకోసం, మనం తగినంతగా చేస్తున్నామా? అని మన మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలి." అని ఆయన సూచించారు.

ప్రపంచవ్యాప్తంగా కొన్ని "హరిత నిధులు" ఏర్పాటు చేసినప్పటికీ, ఆ నిధుల్లో కొంత భాగాన్ని ఆఫ్రికా దేశాలకు చాలా బాహాటంగా పంపవలసిందిగా ఆ "హరిత నిధులను" ఐ.ఎస్.ఏ. కోరవలసి ఉందని మంత్రి సభ్య దేశాలను కోరారు. ఆ హరిత నిధులకు మన వాటా సహకారం పెరగాల్సిన అవసరం ఉందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.

ఐఎన్.ఏ. సభ్యుల పాత్రకు మంత్రి అభినందనలు తెలిపారు. మేము పరివర్తనను కొనసాగిస్తున్నామని, శక్తి పరివర్తన దిశలో ఐ.ఎస్.ఏ. చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. "రాబోయే రోజుల్లో మనం మరిన్ని ప్రాజెక్టులను చూస్తాము, ఎక్కువ మంది ప్రజలు విద్యుత్తును పొందడం, స్వచ్ఛమైన శక్తి లేని వ్యక్తుల సంఖ్య తగ్గడం మనం చూస్తాము." అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

సౌర విద్యుత్ రంగంలో ప్రపంచవ్యాప్త పెట్టుబడిని వేగవంతం చేసే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉంది : ఫ్రాన్స్

అభివృద్ధి, ఫ్రాంకోఫోనీ, అంతర్జాతీయ భాగస్వామ్యాల సహాయ మంత్రి, అంతర్జాతీయ సౌర కూటమి అసెంబ్లీ సహ అధ్యక్షులు క్రిసొలా జచరోపౌలొ, దృశ్య మాధ్యమం ద్వారా ప్రసంగిస్తూ, ఐ.ఎన్.ఏ. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన పూర్తి స్థాయి అంతర్జాతీయ సంస్థగా మారినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. జి-20 అధ్యక్ష హోదాలో భారతదేశ నాయకత్వాన్ని సహ-అధ్యక్షులు ప్రశంసించారు. కొత్త ప్రపంచ ఆర్థిక ఒప్పందం కోసం భారతదేశం క్రియాశీలంగా పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. పునరుత్పాదక శక్తి అవసరం గతంలో కంటే ఎక్కువగా ఉందని, శిలాజ ఇంధనాలను దశలవారీగా తొలగించాలని, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రతి చోటా పెంచాల్సిన అవసరం ఉందని ఫ్రాన్స్ పేర్కొంది. సి.ఓ.పి-28 విజయవంతం కావడానికి ఐ.ఎస్.ఏ. క్రియాశీల ప్రాతినిధ్యం కీలకమని దేశ ప్రతినిధి చెప్పారు. సౌరశక్తిలో సామర్థ్య పెంపుదల, పెట్టుబడులను పెంచడం వంటి ఐ.ఎస్.ఏ. ప్రాధాన్యతలకు ఫ్రాన్స్ మద్దతు ఇస్తుందని ఆమె హామీ ఇచ్చారు.

అంతర్జాతీయ సౌర కూటమి (ఐ.ఎస్.ఏ) అనేది దాని సభ్య దేశాలలో శక్తిని, ఉత్సాహాన్ని నింపుతూ, ఇంధన భద్రతను నిర్ధారించడం, ఇంధన పరివర్తనను నడపడం కోసం సౌర ఇంధన సాంకేతికతల విస్తరణ కోసం ఒక సహకార వేదికగా పనిచేస్తుంది. ఇది 93 సభ్య దేశాలతో పాటు, 115 సంతకం చేసే అధికారం గల దేశాల తో కూడిన ఒక అంతర్జాతీయ సంస్థ. భారతదేశంలో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న మొదటి అంతర్జాతీయ అంతర్-ప్రభుత్వ సంస్థ.

తక్కువ-అభివృద్ధి చెందిన దేశాలు (ఎల్.డి.సి.లు), అభివృద్ధి చెందుతున్న చిన్న ద్వీప రాష్ట్రాలు (ఎస్.ఐ.డి.ఎస్) గా వర్గీకరించబడిన దేశాల్లో ప్రభావాన్ని అందించడంపై ప్రత్యేక దృష్టి సారించి, తక్కువ-కర్బన వృద్ధి పథాలను అభివృద్ధి చేయడంలో సభ్య దేశాలకు సహాయం చేయడానికి, సూర్యుని ద్వారా శక్తినిచ్చే తక్కువ ఖర్చుతో పరివర్తనాత్మక శక్తి పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి, అమలు చేయడానికి ఐ.ఎస్.ఏ. కృషి చేస్తుంది. బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకులు (ఎం.డి.బి.లు), అభివృద్ధి ఆర్థిక సంస్థలు (డి.ఎఫ్.ఐ.లు), ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థలు, పౌర సమాజం, ఇతర అంతర్జాతీయ సంస్థలతో ఐ.ఎస్.ఏ. భాగస్వామ్యం ఒక అంతర్జాతీయ వేదికగా ప్రపంచాన్ని ముందుకు వెళ్లాలని కోరుకునే మార్పును అందించడంలో కీలకంగా వ్యవహరిస్తుంది.

2030 నాటికి

తాను తెలుగుదేశం పార్టీలో సభ్యుడిని మాత్రమే..

-బీజేపీ, టీడీపీ పొత్తుపై స్పందించే స్థాయి నాది కాదు
-ప్రస్తుతం నాకు పార్టీ మారే ఆలోచన లేదు
-ఎంపీ కేశినేని నాని నేడు కీలక వ్యాఖ్యలు

విజయవాడ జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ఎంపీ కేశినేని నాని నేడు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను తెలుగుదేశం పార్టీలో సభ్యుడిని మాత్రమేనన్నారు. తనకు ఎటువంటి పదవులూ లేవన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, టీడీపీ అధినేత చంద్రబాబు కలయికపై తాను ఏమీ చెప్పలేనన్నారు. అభివృద్ధి విషయంలో తాను పార్టీలు చూడబోనన్నారు. అందరినీ కలుపుకుని ప్రజల కోసం పనిచేస్తానన్నారు. ఎవరో ఏదో తన మీద ప్రచారం చేశారని తాను స్పందించబోనన్నారు. తాను ఏదీ చేసినా మెచ్చుకునే వాళ్లు, తిట్టుకునే వాళ్లు ఉంటారన్నారు. తాను రాజకీయాల్లో ఏం చేస్తాననే దాని పై తనకు స్పష్టత ఉందని కేశినేని నాని తెలిపారు.

నన్ను తిట్టినోళ్ల ఫొటోలు కూడా..

"మోదీ, చంద్రబాబు, జగన్‌లను మంచిగా, చెడుగా చూసేవాళ్లు ఉంటారు. సోషల్ మీడియాలో వాళ్లు ఏదో ప్రచారం చేస్తే నాకు సంబంధం లేదు. ప్రజాప్రతినిధిగా గెలిచాక ప్రాంతం, ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తా. నా గురించి ఎవరేమి అనుకున్నా నేను పట్టించుకోను. ప్రజలు కోరుకుంటే పార్టీ సీటు ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా గెలుస్తా అన్నాను. అంతిమంగా గెలుపోటమలు ప్రజలు నిర్ణయిస్తారు. నా పార్టీ కార్యాలయంపై బ్యానర్లు చూడండి. నన్ను తిట్టినోళ్ల ఫొటోలు కూడా నా ఫ్లెక్సీలో ఉన్నాయి. అసలు పార్టీలో ఇన్‌చార్జి లు ఎవరు...? వాళ్లంతా గొట్టగాళ్లు. విజయవాడ ప్రజలంతా నాతో కంఫర్ట్ బుల్‌గా ఉన్నారు" అని కేశినేని నాని అన్నారు.

మహానాడుకు నాకు ఆహ్వానం లేదు..

"టీడీపీ మాహానాడుకు నాకు ఆహ్వానం లేదు. నేను ఒక ఎంపీని... అక్కడ రామ్మోహన్ నాయుడికి తప్ప ఇతర ఎంపీలకు పని లేదు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ ఆఫీసు పెట్టారు. ఎంపీగా నాకు అసలు ఆహ్వానం లేదు.. మా పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెళ్లారు. పార్టీ కార్యాలయం పెట్టిన వ్యక్తి.. పొలిట్ బ్యూరో సభ్యుడైన నన్ను పిలవ లేదు. ఇన్‌చార్జిల పేరుతో హడావుడి చేసే వాళ్లు గొట్టంగాళ్లు. ఢిల్లీకి చంద్రబాబు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. బాధ్యతగా వెళ్లి మా అధినేతను కలిశాను. బీజేపీ, టీడీపీ పొత్తు పై స్పందించే స్థాయి నాది కాదు. నాకు ప్రజల్లో మంచి పేరు ఉంది కాబట్టే అన్ని పార్టీల్లో నా పేరుపై చర్చ సాగుతోంది. ప్రస్తుతం నాకు పార్టీ మారే ఆలోచన లేదు.. చిరెత్తితే అప్పుడు ఆలోచిస్తా" అని కేశినాని నాని తెలిపారు.

పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించేందుకు సన్నాహాలు

న్యూఢిల్లీ జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: భానుడి భగభగలు, వడగాడ్పుల ఉక్కపోత మాదిరిగానే నిత్యావసరాల ధరలు పెరిగిపోతుం డటంతో సామాన్యుడు విలవిలలాడి పోతున్నాడు. ఈ సమస్యలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకుని, పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించేం దుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఇండియన్ ఆయిల్ వంటి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఈ ధరలను తగ్గించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ ఓ వార్తా సంస్థ తెలిపింది. ఈ కంపెనీలు నష్టాల నుంచి దాదాపు కోలుకోవడంతో సా ధారణ పరిస్థితికి చేరువవుతు న్నాయని తెలిపింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల త్రైమాసిక ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని, రానున్న త్రైమాసికాల్లో కూడా ఇటువంటి ఫలితాలు రావచ్చునని ప్రభుత్వ వర్గాలు చెప్పినట్లు తెలిపింది. డీజిల్, పెట్రోలులపై అండర్ రికవరీస్ లేవు కాబట్టి వీటి ధరలను కంపెనీలు తగ్గిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పినట్లు తెలిపింది. ఇదిలావుండగా, చమురు ఉత్పత్తిని రోజుకు ఒక మిలియన్ బ్యారెళ్ల చొప్పున తగ్గించాలని సౌదీ అరేబియా ఇటీవల నిర్ణయించింది. అయితే ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నందువల్ల దీని ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చునని చెప్తున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలను ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు ప్రకటిస్తారు. గురువారం ఉదయం న్యూఢిల్లీ, కోల్‌కతా, ముంబై, చెన్నై నగరాల్లో వీటి ధరలు నిలకడగా ఉన్నాయి. ఈ ధరలు ఒక్కొక్క నగరంలో ఒక్కొక్క విధంగా ఉంటాయి. స్థానిక పన్నులు, రవాణా ఛార్జీలు, విలువ ఆధారిత పన్ను (వాట్) వంటివాటివల్ల ఈ వ్యత్యాసం ఉంటుంది.

ఆకోటెక్‌లో అదనపు వాటాను జనరల్ అట్లాంటిక్ కొనుగోలు చేసేందుకు సిసిఐ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 8:ఆకో టెక్‌లో అదనపు వాటాను జనరల్ అట్లాంటిక్ కొనుగోలు చేసేందుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదాన్ని తెలిపింది.

అకో టెక్నాలజీ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆకో టెక్) అదనంగా 4.04% వాటాను జనరల్ అట్లాంటిక్ సింగపూర్ ఆక్ ప్రైవేట్ లిమిటెడ్ (జిఎఎస్ఎసికె) ఈ ప్రతిపాదిత కలయిక ద్వారా కొనుగోలు చేయాలన్నది ఉద్దేశ్యం.

జనరల్ అట్లాంటిక్ నియంత్రణ లోని వాహనాలు లేదా పెట్టుబడుల ద్వారా నిర్వహిస్తున్న పెట్టుబడులను పెట్టే కంపెనీ జిఎఎస్ఎసికె.

తన అనుబంధ సంస్థ ఆకో జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ (ఆకో జిఐ) ద్వారా సాధారణ బీమా (నాన్ లైఫ్) బీమాను అందించే వ్యాపారంలో ఆకో టెక్ నిమగ్నమై ఉంది.

కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (కలయికలకు సంబందిం చిన వ్యాపార లావాదేవీలకు సంబంధించిన విధానం), నిబంధనలు 2011లోని నిబంధన 19 (2) కింద జిఎఎస్ఎకె ఢ జిపి బెర్మూడా, ఎల్.పి. సంయుక్తంగా అందించిన సవరణలకు లోబడి ప్రతిపాదిత కలయికను కమిషన్ ఆమోదించింది.

సిసిఐ వివరణాత్మక ఉత్తర్వులు త్వరలో జారీ కానున్నాయి.

ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఎండగట్టండి : బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ రూరల్, జూన్ 8: నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజాప్రతిని చేస్తున్న అవినీతి అక్రమాలను ఎక్కడికి అక్కడ ఎండకట్టాలని బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన నివాస గృహంలో లక్ష్మణ్ చందా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆగడాలను ప్రజాక్షేత్రంలో ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు చేరువ అయ్యేందుకు ప్రయత్నించాలని సూచించారు. స్థానికంగా జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండగట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడవగడవకు చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో బీజేపీ నేతలు అయ్యన్న గారి భూమయ్య, రావుల రామ్నాథ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

సజ్జల రామకృష్ణా రెడ్డి నివాసానికి సీఎం జగన్ తల్లి విజయమ్మ

-విజయమ్మ రావడంపై పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చ

అమరావతి జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి నివాసానికి ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ వెళ్లడం ఆసక్తిని రేపుతోంది. అయితే విజయమ్మ వెళ్లిన సమయంలో సజ్జల ఇంటి వద్ద లేరు. దీంతో ఆమె తిరిగి వెళ్లిపోయారు. సజ్జల ఇంటికి విజయమ్మ రావడంపై పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అసలు సజ్జల ఇంటికి విజయమ్మ ఎందుకు వచ్చారని పార్టీ శ్రేణుల్లో జోరుగా చర్చ జరుగుతోంది. గత కొంత కాలంగా విజయమ్మ హైదరాబాద్‌లోని కుమార్తె వైఎస్ షర్మిల వద్దే ఉంటున్నారు.

అయితే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిల మధ్య ఆస్తి వివాదాల పరిష్కారానికి సజ్జల రాయబారం నడిపారని గత కొద్ది రోజులుగా ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి చెప్పుకొచ్చింది. అది ఫలవంతం కావడంతో మరింతమంది ముఖ్యులు వైవీ సుబ్బారెడ్డి, చెన్నైలోని కజిన్ అనిల్ తదితరులు రాయబారం చేసినట్లు తెలుస్తోంది. అన్నాచెల్లెళ్ల మధ్య వివాదాలు సమసిపోవాలని, ప్రధాన అడ్డంకిగా ఉన్న ఆస్తుల పంపకాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని తల్లి విజయమ్మ ఆకాంక్షించారు. ఈ క్రమంలో సజ్జల రాయబారం అనంతరం జగన్, షర్మిల స్తబ్దుగా ఉండిపోయారు. ఇదిలా జరుగుతుండగా సజ్జల నివాసానికి వైఎస్ విజయమ్మ రావడం పార్టీ వర్గాల్లో విస్మయాన్ని కలిగిస్తోంది. రానున్న ఎన్నికల్లో షర్మిల వ్యతిరేకంగా ఉంటే.. క్రైస్తవ ఓట్లలో ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉండటంతో అంతకు ముందే అన్నాచెల్లెళ్ల మధ్య వివాదాలను పరిష్కరించుకోవాలని పార్టీ పెద్దలతో జగన్ రాయబారం నడిపినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సజ్జలను కలిసేందుకు విజయమ్మ రావడం ఆసక్తి కలిగిస్తోంది. అయితే విజయమ్మ... సజ్జలను కలిసేందుకు వచ్చారా? లేక సజ్జల కుటుంబీకులను కలిసేందుకు వచ్చారా? అనేది తెలియాల్సి ఉంది. కాగా.. అన్నాచెల్లెళ్ల మధ్య సమస్యలను తొలగించేందుకు సజ్జల రాయబారం నడిపిన నేపథ్యంలో ఈ విషయంపై చర్చించేందుకు విజయమ్మ వచ్చినట్లు సమాచారం. దీనిపై పార్టీ వర్గాలు కానీ.. ప్రభుత్వ వర్గాలు కానీ ఎటువంటి స్పష్టత ఇవ్వని పరిస్థితి.

ఫిట్ ఇండియా క్విజ్ - 2022 రాష్ట్ర స్థాయి పోటీలు ఫిట్ ఇండియా సామాజిక మాధ్యమ అధికారిక ఖాతాల్లో ప్రసారం

న్యూఢిల్లీ, జూన్ 8:2వ ఫిట్ ఇండియా క్విజ్ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 10 నుంచి ఫిట్ ఇండియా అధికారిక యూట్యూబ్, ఫేస్‌బుక్ ఖాతాల్లో ప్రసారం అవుతాయి. ఇది క్రీడలు, శారీరక దారుఢ్యంపై జరిగే క్విజ్. విజేతలకు ?3.25 కోట్ల నగదు బహుమతిని అందించే భారతదేశపు అతి పెద్ద క్విజ్. దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో క్విజ్ పోటీలు జరుగుతున్నాయి. ఫిట్ ఇండియా అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాల్లో మొత్తం 84 ధారావాహికలు ప్రసారం అవుతాయి.

36 రాష్ట్రాలు/యూటీల నుంచి 348 జట్లు పోటీ పడతాయి. ఈ దశ తర్వాత, 36 రాష్ట్ర/యూటీ విజేతల జట్లు ఫిట్ ఇండియా క్విజ్ జాతీయ స్థాయి తుది పోరులో పోటీ పడతాయి. మే-జూన్ నెలల్లో 36 రాష్ట్ర/విజేతలను నిర్ణయించడానికి మొత్తం 120 దఫాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. 36 రాష్ట్ర స్థాయి తుది పోటీలు దూరదర్శన్‌లో కూడా ప్రసారం అవుతాయి.

ఫిట్ ఇండియా క్విజ్ ప్రాథమిక పోటీ తర్వాత, 348 పాఠశాలలు ఢ 418 మంది విద్యార్థులు రాష్ట్రం/యూటీ పోటీకి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులలో 39% మంది బాలికలు ఉన్నారు. ఎంపికైన పాఠశాలలు తమ పాఠశాల నుంచి అదనంగా ఇద్దరు విద్యార్థులతో బృందాలను ఏర్పాటు చేశాయి. ఈ విద్యార్థి బృందాలు వివిధ దశల ద్వారా రాష్ట్ర/యూటీ స్థాయిలో పోటీ పడతాయి.

పాఠశాలల కోసం ఫిట్ ఇండియా నేషనల్ ఫిట్‌నెస్ అండ్ స్పోర్ట్స్ క్విజ్' 2వ ఎడిషన్‌ను, గత ఏడాది ఆగస్టు 29న, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా, కేంద్ర యువజన వ్యవహారాలు ఢ క్రీడల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రారంభించారు. ఆ శాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్, కేంద్ర విద్య ఢ నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు.

క్విజ్ 2వ ఎడిషన్‌లో, దేశంలోని 702 జిల్లాలకు చెందిన 16,702 పాఠశాలల నుంచి 61,981 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఫిట్ ఇండియా క్విజ్ మొదటి ఎడిషన్‌లో 13,502 పాఠశాలల నుంచి 36,299 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా క్విజ్ 2022 ప్రాథమిక పోటీలో అత్యధిక ప్రాతినిధ్యం ఉత్తరప్రదేశ్ నుంచి ఉంది. ఆ రాష్ట్రంలోని 5,368 పాఠశాలల నుంచి 20,470 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

ఫిట్ ఇండియా క్విజ్, దేశంలోని మూలమూలల్లో ఉన్న పాఠశాల విద్యార్థులకు క్రీడలు, శారీరక దారుఢ్యంలో ఉన్న జ్ఞానాన్ని ప్రదర్శించడానికి ఒక ప్రత్యేక వేదికగా ఉంటుంది. జాతీయ టెలివిజన్‌లో కనిపించి, వారి తెలివితేటలను ప్రదర్శించే అవకాశాన్ని అందిస్తుంది.

రెజ్లర్ల 5 డిమాండ్లు.. 15 వరకూ వేచిచూడమన్న కేంద్రం

న్యూఢిల్లీ జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషన్ సింగ్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ రెజ్లర్లు చేపట్టిన ఆందోళన మరో కీలక మలుపు తిరిగింది. కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆహ్వానం మేరకు రెజర్లు బజ్రంగ్ పూనియా సాక్షి మాలిక్ సుమారు ఆరు గంటల సేపు ఆయన నివాసంలో సమావేశమయ్యారు. 5 డిమాండ్లతో కూడిన లిఖిత పూర్వక ప్రతిపాదనను మంత్రికి రెజ్లర్లు సమర్పించినట్టు తెలుస్తోంది. కాగా, ఈనెల 15వ తేదీతో దర్యాప్తు పూర్తవుతుందని, అంతవరకూ వేచిచూడాలని కేంద్రం రెజ్లర్లను కోరింది.

బజ్రంగ్ పూనియా ఏం చెప్పారంటే..?

కేంద్ర మంత్రితో సమావేశానంతరం రెజ్లర్ బజ్రంగ్ పూనియా మాట్లాడుతూ, పలు అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించామని, పోలీసు విచారణ జూన్ 15తో పూర్తవుతుందని, అంతవరకూ ఎలాంటి నిరసన చేపట్టవద్దని మంత్రి కోరారని చెప్పారు. మహిళా రెజ్లర్ల భద్రతను తాము చూసుకుంటామని కూడా హామీ ఇచ్చారని తెలిపారు. తాము సైతం రెజ్లర్లపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను వెనక్కి తీసుకోవాలని కోరామని, అందుకు మంత్రి అంగీకరించారని చెప్పారు.

15న దర్యాప్తు పూర్తి, 30న డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలు

కాగా, రెజ్లర్లతో సమావేశానంతరం మీడియాతో మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఆరు గంటల సేపు సుదీర్ఘంగా రెజ్లర్లతో తాను చర్చలు జరిపినట్టు చెప్పారు. ఈనెల 15వ తేదీ కల్లా దర్యాప్తు పూర్తవుతుందని, చార్జిషీటు సమర్పిస్తా రని తాను రెజ్లర్లకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. డబ్ల్యూఎ ఫ్ఐ ఎన్నికలు ఈనెల 30న జరుపుతామని మంత్రి తెలిపారు.

రెజర్ల డిమాండ్లివే..

కాగా, జాతీయ మీడియా కథనాల ప్రకారం, మంత్రి అనురాగ్ ఠాకూర్ ముందు రెజ్లర్లు 5 డిమాండ్లను ఉంచారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవిని మహిళకు అప్పగించాలని, సమాఖ్యలో బ్రిజ్ భూషణ్, ఆయన కుటుంబ సభ్యులకు చోటు కల్పించరాదని, రెజ్లింగ్ సమాఖ్యలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో పాలక మండలికి ఎన్నికలు నిర్వహించాలని, జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తతల కారణంగా తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేశారు.

పెద్దకర్మకు హాజరైన పొంగులేటి వర్గనేతలు

ఖమ్మం, జూన్ 8: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్లమండలం చిన్నమునగాల గ్రామానికి చెందిన పాపగంటి నాగేంద్రమ్మ దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులు అర్పించిన పొంగులేటి శ్రీనన్న సైన్యం నాయకులు పెద్ద మునగాల గ్రామసర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, పోనాటి బాబు మట్లాడుతు.. నాగేంద్రమ్మ ఆటో ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరమని ఆమె కుటుంబానికి తీరనిలోటని వార్డ్ మెంబర్ గా ఎన్నో సేవలు మరువలేనివి అభినందనీయమనికొనియాడారు.

ఈ కార్యక్రమంలో పాపగంటి చిన్నబాబు, నరేంద్ర నాయుడు, వద్దానపు రాజ, ఉతుకూరి రంజిత్, కాంపల్లి శ్రీను, కొమ్మగిరి విజయ్, ఇల్లారపు మురళి, పాపగంటి అశోక్, పాపగంటి వెంకటేష్, పృథ్వీరాజ్, కృష్ణమూర్తి, కొమ్మిగిరీ రాజ ఉన్నారు.

ఎన్నికల వేళ చంద్రబాబుకు భద్రతను తొలగించనున్నారా?

తిరుమల జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీ డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామి మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు భద్రతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కనీసం సందర్భం కూడా లేకుండా ఆయన చంద్రబాబు భద్రత గురించి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. నేడు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ చంద్రబాబుకీ గతంలో బెదిరింపులు వున్నాయని ఇచ్చిన భద్రతని నేటికీ కొనసాగించడం సబబు కాదని స్పీకర్ తమ్మినేని సీతారాం గతంలో చెప్పారని గుర్తు చేశారు. ఇది కేవలం తమ్మినేని సీతారాం వ్యక్తిగత అభిప్రాయమేమీ కాదని.. రాష్ట్ర ప్రజల్లో చాలా మంది ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామి పేర్కొన్నారు. సమయం, సందర్భం లేకుండా ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల వేళ చంద్రబాబుకి భద్రత తొలిగించేందుకు ఏమైనా ప్రభుత్వం స్కెచ్ గీస్తోందా? అందుకే తమ్మినేని సీతారాం, వీరభద్ర స్వామి వంటి ప్రభుత్వ పెద్దలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

ముఖ్యమంత్రి కేసీఆర్ సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద వంద శాతం సబ్సిడీ

మెదక్, జూన్ 7:(నేటినిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక ముందు చేపలను ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి దిగుమతి చేసుకునే వారమని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద వంద శాతం సబ్సిడీ ఇవ్వడం వల్ల చేపలు ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, నేడు చేపలను ఎగుమతి చేసే స్థాయికి మన రాష్ట్రం ఎదిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 469 గ్రామ పంచాయతీలు, 4 మునిసిపాలిటీలలో నేడు ఊరూరా చెరువుల పండుగను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. మిషన్ కతీయ పథకం ద్వారా చెరువులను బాగు చేసుకోగా, కాళేశ్వరం జలాల తో వాటిని నింపుకోవడం వల్ల రాష్ట్రంలో చేపల పెంపకానికి అవకాశాలు పెరిగాయన్నారు. ప్రభుత్వం ఉచితంగా చేప విత్తనం సరఫరా చేయడం వల్ల మత్స్య సహకార సంఘాలు పెద్ద ఎత్తున చేపల పెంపకం చేపట్టారని, తద్వారా మత్స నంపద బాగా పెరిగిందని, ఆర్థికంగా బలోపేతమవుతన్నారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త మత్స్య సహకార సంఘాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గతంలో జిల్లాలో 206 సంఘాలు ఉండగా ఇపుడు 273 సంఘాలకు ఏర్పడి 17,500 సభ్యులున్నారని అన్నారు. సమీకృత మత్స్య పథకం క్రింద మత్స్య సహకార సంఘాలకు వలలు, ఆటోలో, టూ వీలర్లు, వంటి ఉపకరణాలు అందించామన్నారు .రాష్ట్ర పశు సంవర్ధక, పాడి,మత్స్య పరిశ్రమ శాఖామంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు కొంటూర్ చెరువు వద్ద సైంటిఫిక్ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. దానికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా పంపుతామని కలెక్టర్ అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన భరత నాట్యం కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మత్స్య, పాడిపరిశ్రమ, పశు సంవర్ధక శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను అదనపు కలెక్టర్లతో కలిసి పరిశీలించారు. అంతకుముందు డిజిటల్ స్క్రీన్ పై పై మత్స్య ప్రగతిపై రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సహాయ సంచాలకులు రజిని, పాడిపరిశ్రమ అధికారి శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖాధికారి విజయశేఖర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ రాజయ్య, డిఎస్ డిఓ విజయలక్ష్మి, మత్స్య సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు పూర్వవైభవం

- చెరువులను నీటితో నింపిన ఘనత సీఎం కేసీఆర్ దే
- చెరువులు నిండడంతో పెరిగిన భూగర్భ జలాలు
- చెరువుల్లో ఉచిత చేపలు వేయడంతో లక్షల మందికి ఉపాధి
- తెలంగాణలో ప్రజలకు చెరువులే ఆదెరువు
- సీఎం కెసిఆర్ తోనే అభివృద్ధి సాధ్యం

ఖమ్మం, జూన్ 8: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా వైరా రిజర్వాయర్ వద్ద చెరువుల పండుగలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలంగాణలోని వాతావరణం, భౌగోళిక పరిస్థితులు, నీటి వనరుల లభ్యత, సామాజిక స్థితిగతులను బట్టి కొన్ని శతాబ్దాల క్రితం కాకతీయ రాజులు స్థానిక పరిస్థితులను గుర్తించి ఆనాడే గొలుసు కట్టు చెరువుల నిర్మాణం ద్వారా గ్రామాలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడమే కాక సమగ్ర అభివృద్ధికి ఒక కేంద్రంగా గ్రామాలను తయారు చేశారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా రిజర్వాయర్ వద్ద స్థానిక ఎమ్మెల్యే రాములు నాయక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెరువుల పండుగలో ముఖ్య అతిథిగా మంత్రి పువ్వాడ పాల్గొన్నారు. చెరువుకట్ట వద్ద కట్టమైసమ్మలకు పూజలు నిర్వహించారు. అనంతరం గంగమ్మ తల్లికి పూజలు చేసి ప్రజలతో పాటు కలిసి తనకు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మలను చెరువుల్లో వదిలారు. రాజుల కాలంలో తెలంగాణలో చెరువులను నిర్మించి కాలువలు ఏర్పాటు చేయడం ద్వారా సాగునీటి, తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించారని, అయితే వాటిని ఉమ్మడి పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేసి, నిర్వీర్యం చేశారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత, సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆనాటి చెరువులను తిరిగి పునరుద్ధరించడం ద్వారా పూర్వవైభవం తెచ్చారని మంత్రి పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన చెరువులన్నింటిని సీఎం కెసిఆర్ మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించి పూర్వవైభవం తెచ్చారని చెప్పారు. ఐదువేల కోట్లు ఖర్చుచేసి రాష్ట్రంలోని 46వేల చెరువులను బాగు చేశారని దీనివల్ల భూగర్భ జలాలు పెరిగాయని మంత్రి తెలిపారు. అదే రీతిలో చెరువుల కింద 150 శాతం పంటల సాగుబడి పెరిగిందని అలాగే దిగుబడి కూడా పెరిగిందని మంత్రి వివరించారు. రైతులకు ఎదురు పెట్టుబడి ఇస్తూ అన్ని రకాల వ్యవసాయ రంగ అవసరాలు తీరుస్తూ, 24 గంటల కరెంటు ఉచితంగా అందిస్తూ, చివరకు పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ రైతాంగాన్ని పూర్తిగా ఆదుకొని రైతులు రాజుగా చూసే ప్రజల్ని సౌభాగ్యంగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో సీఎం కేసీఆర్ దిగ్విజయం సాధించారని మంత్రి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను వేయడంతో లక్షల మందికి ఉపాధి లభిస్తున్నదని, నేడు ప్రజలకు ఆరోగ్యకరమైన చేపల దొరుకుతున్నయని అన్నారు. తెలంగాణలో ప్రజలకు చెరువులే ఆదెరువు అని, ఈ విషయాన్ని గుర్తించి, మన స్థానిక అవసరాలకు తగ్గట్టుగా అనేక పథకాలు రూపొందించి, సబ్బండ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం సీఎం కెసిఆర్ నిరంతరం శ్రమిస్తున్నారు, ఆయనకు అండగా ఉందామని, ఆయన మనకు అండదండగా ఉంటారని మంత్రి పువ్వాడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 70 ఏళ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన గత

పంచాయతీలకే నేరుగా నిధులు... కేంద్రం కీలక నిర్ణయం

న్యూ డిల్లీ జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆర్థిక సంఘం నిధులపై రాష్ట్రానికి పెత్తనం లేకుండా పోతోంది. వచ్చేనెల నుంచి నేరుగా పంచాయతీల ఖాతాల్లోనే జమ కానున్నాయి.కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం డైవర్ట్ చేసుకునే అవకాశం లేకుండా కేంద్రం బ్రేక్ వేసింది. ఇప్పటికే ఉపాధి హామీ నిధులను నేరుగా ఇస్తున్నారు. మహిళా సంఘాలకు ఇచ్చే వడ్డీ రాయితీని కూడా డైరెక్ట్ గా విడుదల చేస్తున్నారు. తాజాగా పంచాయతీ నిధులపై ఆంక్షలు మొదలయ్యాయి. మొత్తం 12వేల గ్రామ పంచాయతీలు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో కొత్త ఖాతాలు తెరిచారు. ప్రతినెలా వచ్చే దాదాపు రూ. 300 కోట్లకుపైగా ఫండ్స్పై రాష్ట్రానికి అధికారం లేకుండా పోయింది.ప్రస్తుత పరిస్థితుల్లో పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులే దిక్కవుతున్నాయి. జనాభా ఆధారంగా ఏడాదికి ఒక్కో మనిషికి రూ. 1760 చొప్పున ఈ ఫండ్స్ వస్తున్నాయి ఈ లెక్కన 500 జనాభా ఉండే గ్రామ పంచాయతీకి ఏడాదికి రూ. 8 లక్షలకుపైగా వస్తున్నాయి. ప్రతి నెలా అన్ని గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి నిధులు ఇస్తున్నారు. వాటికి కొంత కలుపుకుని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వాల్సి ఉండగా.. పెండింగ్ పెడుతోంది. కేంద్రం నుంచి వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజింగ్ చేస్తోంది వాటిని ఇతర పథకాలకు మళ్లిస్తోంది. దాదాపు ఏడెనిమిది నెలలు వాడుకుంటోంది దీంతో గ్రామాలకు వేల కోట్లు పెండింగ్ పడుతున్నాయి. చిన్న చిన్న పనులకు కూడా చిల్లిగవ్వ లేకపోవడంతో పంచాయతీల్లో ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్ లు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు చెక్కులు రెడీ చేసి ట్రెజరీలకు పంపిస్తే అవి తిరిగి వస్తున్నాయి రాష్ట్ర సర్కారు పల్లె ప్రగతి లాంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడల్లా లక్షలకు లక్షలు బయట అప్పులు తేవాల్సి వస్తోందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పంచాయతీల్లో ఫండ్స్ లేకపోవడం వల్ల గ్రామస్తులు అడిగే చిన్నచిన్న పనులు కూడా చేయించలేక తలదించుకోవాల్సి వస్తోందంటున్నారు చాలా గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, మొక్కలకు నీళ్లు పోయడానికి రూ. 5 లక్షలు పెట్టి కొత్త ట్రాక్టర్, రూ.1.88 లక్షలు పెట్టి ట్రాక్టర్ ట్రాలీ, రూ.1.83 లక్షలు పెట్టి ట్యాంకర్ కొనుగోలు చేశారు ఇప్పుడీ ట్రాక్టర్లు ఆయా గ్రామపంచాయతీలకు గుదిబండగా మారాయి ట్రాక్టర్ నడిపే డ్రైవర్ జీతం, రోజూ డీజిల్ ఖర్చులు కూడా సర్దుబాటు కావడం లేదు కేంద్రం నుంచి వచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి, ఇతర పథకాలకు వాడుతుండటంతో ఆర్థిక ఇబ్బందులు మరింత ఎక్కువవుతన్నాయి.ఇప్పటికే పలు పథకాల్లో రాష్ట్ర పెత్తనాలను తగ్గించారు జవహర్ రోజ్ గారి యోజన, ప్రధాని గ్రామ సడక్ యోజన, నరేగా వంటి పథకాలను రాష్ట్రాల ద్వారా కాకుండా నేరుగా కేంద్రం పంచాయతీలకు ఇస్తోంది ఉపాధి హామీలో రోజువారీ కూలీల డబ్బులు కూడా నేరుగా ఢిల్లీ నుంచి కేంద్రమే పంచుతోంది ఇలాంటి పరిస్థితుల్లో పంచాయతీలకు అధికారాలిచ్చే విధంగా కేంద్రం చర్యలు తీసుకుంటోంది పంచాయతీల్లో అభివృద్ధి పనులకు మార్గం సుగమం చేసేలా నిధులను డైరెక్ట్ గా పంపిస్తోంది దీంతో గ్రామాల్లో చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండదని భావిస్తోంది వచ్చేనెల నుంచి నేరుగా పంచాయతీల ఖాతాల్లోకే నిధులు సమకూరనున్నాయి దీనికోసం పంచాయతీలకు కొత్తగా బ్యాంకు ఖాతాలు తెరిచారు ఈ విధానంతో సర్పంచులకు ఊరట లభించనున్నట్లు అంచనా వేస్తున్నారు కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లోనే జమ చేసే విధంగా జీవో నంబర్ 18 విడుదలైంది గ్రామ సభలో తీర్మానించిన పనుల బిల్లులను వెంటనే తీసుకోనున్నారు ఇప్పటివరకు ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు అందేవి అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా నిధులను అందజేయనున్నది.వాస్తవానికి ఇప్పటివరకు ఉన్న పరిస్థితులతో మంజూరైన నిధులను పంచాయతీల ఖాతాల్లోకి చేరేందుకు రెండు, మూడు నెలల సమయం పట్టేది ఈ కారణంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బోర్లు, పైపులైన్ల మరమ్మతులు వంటి పనులు చేపట్టినా బిల్లుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు ఉండేవి ఇది పంచాయతీలకు భారంగా మారింది వచ్చే నిధులను వాడుకుంటున్న రాష్ట్రం ఎస్టీవోల్లో పంచాయతీల ఖాతాలను ఫ్రీజింగ్ చేస్తోంది సకాలంలో పనులు చేసినా పంచాయతీ ఖాతాల్లో నిధులు ఉన్నా.. సర్పంచులు బిల్లులు తీసుకోలేని దుస్థితి ఉండేది.

ఈజీఎస్ ఫండ్స్ మళ్లింపు

కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు నేరుగా ఇచ్చే ఈజీఎస్ ఫండ్స్ పై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదు గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన లేబర్ వర్క్ ఆధారంగా 60:40 రేషియోలో ఫండ్స్ రిలీజ్చేయాలి లక్ష్యానికి తగ్గట్టుగా లేబర్తో కష్టపడి పనులు చేయించుకున్న పంచాయతీలకు మెటీరియల్ వర్క్ కింద 40 శాతం నిధులను నేరుగా ఖర్చు చేసుకునే అవకాశం ఉండేది. కానీ..ఈ 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలోకి మళ్లించుకుంది తమ ఊరికి వచ్చిన నిధులపై గ్రామ సభలు పెట్టుకొని పనులు గుర్తించడంతో పాటు, అవసరమైన సీసీ రోడ్లు, పొలాలకు మట్టిరోడ్లు, మెటల్ రోడ్లు, చెరువులకు తూములు, మత్తళ్లు, పంట కాల్వల రిపేర్లు, ఇతరత్రా చిన్న, చిన్న సిమెంట్ వర్కులు చేసుకునే అధికారాన్ని కూడా పంచాయతీల నుంచి రాష్ట్ర ప్రభుత్వం గుంజుకున్నది గడిచిన ఏడేండ్లలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ.15, 738 కోట్ల ఉపాధి నిధులు రాగా, ఇందులో మెటీరియల్వర్క్ కు సంబంధించి సుమారు రూ. 6 వేల కోట్లను గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి కానీ వాటిని స్టేట్ గవర్నమెంట్ తన ఖాతాకు మళ్లించుకొని తనకు ఇష్టమొచ్చిన చోట, ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెడుతోంది తన వాటాగా ఈజీఎస్ కింద పంచాయతీలకు ఇవ్వాల్సిన సుమారు రూ 1500 కోట్లను కూడా తన దగ్గరే పెట్టుకున్నది ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక మార్పులు తీసుకువచ్చింది.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు జిల్లాలో సజావుగా నిర్వహించుటకు పకడ్బందీగా ఏర్పాటు

ఈనెల 11న జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు జిల్లాలో సజావుగా నిర్వహించుటకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన 3,293 అభ్యర్థులు పరీక్షలు వ్రాయుటకు 7 కేంద్రాలను ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అధికారులకు సూచించారు. ప్రిలిమినరీ పరీక్ష ఈ నెల 11 న ఆదివారం ఉదయం 10:30 నుండి 1:00 వరకు జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి ఉదయం 10.15 గంటలకు వరకు చేరుకోవాలని, 10.15 తర్వాత ఎవ్వరిని కూడా లోపలికి అనుమతించవద్దని చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. అభ్యర్థులను చెప్పులతో మాత్రమే పరీక్ష హాలుకు రావాలని, షూస్ కు అనుమతి లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా మొబైల్ ఫోన్, క్యాలిక్యులేటర్, వాచ్, బెల్ట్ తదితర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కు అనుమతి లేదని, పరీక్షా కేంద్రం గేటు బయటే అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి పంపాలన్నారు. అభ్యర్థులు తమ వెంట డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్ సరైన ఫోటో గుర్తింపు కార్డు తో పరీక్షకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు ఓ ఏం ఆర్ షీట్ పై హాలు టికెట్ నెంబర్, బుకె లెట్ నెంబరు బ్లూ/బ్లాక్ బాల పెయింట్ పెంతో రాసేలా ఇన్విజిలెటర్ లు చూడాలని, పరీక్ష హాలు లో ఆబ్సెంట్ అయిన విద్యార్థుల సీట్లలో కేవలం ప్రశ్నపత్రం మాత్రమే ఉంచాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు నియమించిన రూట్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లు , లయజన్ అధికారులు సమన్వయం చేసుకొని పరీక్షలు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల దగ్గర త్రాగునీరు, ఇతర వసతులు కల్పించాలని, పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు

మిషన్ కాకతీయతో ఊపిరి పోసుకున్న చెరువులు.. మర్రి జనార్ధన్ రెడ్డి

మహబూబ్‌నగర్, జూన్ 8:మిషన్ కాకతీయ పథకం ద్వారానే చెరువులు ఊపిరి పోసుకున్నాయని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం పాలెం పెంటోని చెరువులో గంగమ్మ కు, కట్ట మైసమ్మ తల్లికి, చెరువుకు పూజ చేసి చెరువులో మరబోటులో తిరిగి చెరువులను పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ? నేడు చెరువుల పండుగ చేసుకుంటున్నామంటే నాడు కేసీఆర్ మదిలో పుట్టిన మిషన్ కాకతీయ పథకం ద్వారానే అని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. చెరువుల నుండి రైతులు, బెస్త, ముదిరాజు, తెలుగు కులాలవారు ప్రభుత్వం ఇచ్చిన ఉచిత చేపలు పెంచుకొని ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కిరణ్, ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లాలో ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా?

-ప్రగతి భవన్ మెట్లు ఎక్కడానికి గుత్తా భయపడతారు

నల్గొండ జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాంగ్రెస్ హయాంలో తెచ్చిన 2013 భూ నిర్వాసితుల చట్టంలో భూ నిర్వాసితులకు అన్ని సదుపాయాలు పొందుపర్చామని కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రం మొత్తం భూ నిర్వాసితుల సమస్యలు ఉన్నాయన్నారు. భూ రికార్డులను భద్రపరిచే రెవెన్యూ చట్టాన్ని చిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో ఎస్ఎల్ బీసీ సొరంగం పనులు 30 కిలో మీటర్లు చేపడితే బీఆర్ఎస్ తొమ్మిదేళ్ళ పాలనలో 3 కిలోమీటర్లు తవ్వారన్నారు. తొమ్మిదేళ్ళ పాలనలో నల్గొండ జిల్లాకు ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా... ఏమి సాధించారని సాగునీటి ఉత్సవాలు అని ప్రశ్నించారు. పాలకులు కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టుల వద్ద ఫోటోలు దిగుతున్నారన్నారు. ఎంపీగా, ఎమ్మెల్సీగా, మండలి చైర్మన్‌గా గుత్తా ఏమి తెచ్చారని.. ప్రగతి భవన్ మెట్లు ఎక్కడానికి, కేసీఆర్‌ను కలవడానికి భయపడతారని భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చేశారు.

ఆలయాల నిర్మాణాలకి ఎమ్మెల్యే జీఎంఆర్ చేయూత



మెదక్, జూన్ 7:(నేటినిజం ప్రతినిధి):నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గ్రామదేవతల ఆలయాల నిర్మాణం కోసం తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ సొంత నిధులతో ఆలయాల నిర్మాణానికి పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముందుకు వెళుతున్నారని వీరన్న గూడెం గ్రామ సర్పంచ్ పొన్నబోయిన మమతా వేణు అన్నారు. తాజాగా గుమ్మడిదల మండలం వీరన్న గూడెం గ్రామంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సొంత నిధులచే నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మరియు బొడ్రాయి లింగ మయ్య స్థాపన మహోత్సవ కార్యక్రమాలు గురువారం భక్తిశ్రద్ధలతో భక్తుల జయ జయ ధ్వనాల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ గ్రామ దేవతలైన పోచమ్మ దుర్గమ్మ కరుణాకటాక్షాలు ప్రజల సహాయ సహకారాలతో దేవాలయాల అభివృద్ధికి, పునర్నిర్మాణాలకు కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లడమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా కుల మతాలకతీతంగా ప్రతి ఒక్క ఆలయ నిర్మాణానికి తన సహాయ సహకారా లను అందజేస్తూ సొంత నిధులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నిర్వాహకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు గజమాలతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల వెంకటేష్ గౌడ్, సర్పంచ్ మమత వేణు, ఉప సర్పంచ్ కుమార్ దోమడుగు సర్పంచ్ రాజశేఖర్ , ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, గణేష్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, నరహరి, లక్ష్మీనారాయణ, ఎజాజ్ పాషా, యాదగిరి, మోహన్, చంద్రశేఖర్, విజయ్, సత్యనారాయణ, వినోద్ గౌడ్, రమేష్ అప్ప, బిక్షపతి రెడ్డి, షఫీ, గోపాల్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పంప్ స్టోరేజీ పథకాలు, ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాజెక్టుల కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న ఎన్‌హెచ్‌పీసీ

న్యూఢిల్లీ, జూన్ 8:మహారాష్ట్రలో పంప్ స్టోరేజీ పథకాలు, ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాజెక్టుల అభివృద్ధి కోసం ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్ - మహారాష్ట్ర ఇంధన శాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.కాలు - 1,150 మెగావాట్లు, సావిత్రి - 2,250 మెగావాట్లు, జలోండ్ - 2,400 మెగావాట్లు, కెంగడి - 1,550 మెగావాట్ల సామర్థ్యంతో కలిసి మొత్తం 7,350 మెగావాట్ల సామర్థ్యంతో నాలుగు పంప్ స్టోరేజీ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం ఎంఓయూలో భాగం. ఒప్పందం ప్రకారం, రాష్ట్రంలో ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాజెక్టులను కూడా అభివృద్ధి చేస్తారు.2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ స్థాపిత సామర్థ్యం, 2070 నాటికి నికర సున్నా కర్బన ఉద్గారాలు సాధించాలన్న ఇంధన పరివర్తన జాతీయ లక్ష్యం కోసం పంప్ స్టోరేజ్ పథకాలను విద్యుత్ నిల్వ కేంద్రాలుగా ఉపయోగించడం ఒప్పందంలో కనిపిస్తుంది.

రాష్ట్రంలో పంప్ స్టోరేజీ పథకాల అభివృద్ధి కోసం ఎన్‌హెచ్‌పీసీ పై నమ్మకం ఉంచినందుకు ఆ సంస్థ సీఎండీ ఆర్.కె.విష్టోయ్ మహారాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల దాదాపు రూ.44,000 కోట్ల పెట్టుబడులు వస్తాయని, రాష్ట్రంలో 7,000 మందికి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉమహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో ఎంఓయూపై సంతకాలు జరిగాయి. ఎన్‌హెచ్‌పీసీ డైరెక్టర్ (ప్రాజెక్టులు) బిన్వజిత్ బసు, మహారాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి (ఇంధనం) అభ శుక్లా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఎన్‌హెచ్‌పీసీ స్వతంత్ర డైరెక్టర్ ఉదయ్ నిర్గుడ్కర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రజత్ గుప్తా సహా రెండు వర్గాలకు చెందిన సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్ భారత ప్రభుత్వ రంగ సంస్థ. దేశంలోనే అతిపెద్ద జల విద్యుత్ ఉత్పత్తి సంస్థ. సూత్రీకరణల నుంచి జల విద్యుత్ ప్రాజెక్టుల ప్రారంభం వరకు అన్ని కార్యకలాపాలు చేపట్టే సామర్థ్యం దీనికి ఉంది. సౌర ఉపవన విద్యుత్‌ను కూడా ఇది ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం, విదేశాల్లో సాంప్రదాయ, సాంప్రదాయేతర వనరుల ద్వారా విద్యుత్ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేయడం, ప్రోత్సహించడం, నిర్వహించడం చేస్తుంది. ఎన్‌హెచ్‌పీసీ 2009లో ఎఖూను పూర్తి చేసుకుని ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్ట్ అయింది.

పొంగులేటి-కోరంకనకయ్యకుమద్దతుగా 100కుటుంబాలు

ఖమ్మం, జూన్ 8: (నేటినిజం ప్రతినిధి): కామేపల్లి మండలం కొర్రతండ(కొబ్బరి చెట్టు తండా) గ్రామానికి చెందిన 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి, టీడీపీకి, సిపిఐకి మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తామంతా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనన్న బాటలో ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోరం కనకయ్య గెలుపు కొరకు కృషి చేస్తామని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుని కామేపల్లి మండలాన్ని అభివృద్ధి పరచుకుంటా మని రాజీనామా చేసిన ఆయా నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన వారిలో ముఖ్యులు మాట్లాడుతూ...ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ-హరిసింగ్ తన అధికార గర్వంతో ఒంటెద్దు పోకడలతో విసిగిపోయామని రాజీనామా చేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన నాయకులు గొర్రెల సంఘం అధ్యక్షులు ముత్తబోయిన రామ్మూర్తి యాదవ్, గుగ్గిళ్ళ రవి, దాసరి సైదులు, అమరబోయిన గురవయ్య, సాతునూరి నాగయ్య, గంటా సాంబయ్య, ఎస్కె షబీర్, పొంగులేటి శ్రీనన్నపై నమ్మకంతో మల్లిబాబు యాదవ్ నాయకత్వనీలో రాజీనామా చేస్తున్నట్లుగా టిడిపి నాయకులు సిపిఐ పార్టీ నాయకులు అజ్మీర పాప్యా నాయక్, అజ్మీర శంకర్, అజ్మీర మంగీలాల్, కేసగాని నాగయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ..కామేపల్లి మండలంలో ఇంకా కొన్ని వందల కుటుంబాలు రాజీనామా చేయనున్నట్లు వారంతా పొంగులేటి శీనన్న బాటలో నడవడానికి సిద్ధంగా ఉన్నారని పొంగులేటికి బిఆర్ఎస్ పార్టీలో జరిగిన తీరని అన్యాయానికి మద్దతుగా గతంలో ఇల్లందు ఎమ్మెల్యేగా పనిచేసిన కోరం కనకయ్య హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే హరిప్రియ హయాంలో కామేపల్లి మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడం వలన రోజురోజుకు కామేపల్లి మండలంలో రాజీనామాలు చేస్తున్నారని తిరిగి మళ్లి కోరం కనకయ్య గెలుపుకు మేమంతా కృషి చేస్తామని పేర్కొన్నారు. రాజీనామా చేసిన వారిలో కేసగాని రఘుపతి, కేసగాని నాగయ్య, వాసంశెట్టి వసంత, మేకల నగేష్, బండి వెంకటేశ్వర్లు, ఎస్కె రహమాన్ బి, కేశగాని రమణ, దాసరి భూషయ్య, అమర బోయిన లచ్చమ్మ, అజ్మీర రాసింగ్, అజ్మీర బావ్ సింగ్, అజ్మీర బడియా, భూక్య శంకర్, భూక్య సురేష్, అజ్మీర మంగి, అజ్మీర లక్ష్మణ్, అజ్మీర కుమార్, జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్ తదితరులు ఉన్నారు.

9 ఏళ్లలో పరిచయం చేసిన కొత్త భావనలలో సముద్ర వనరుల ఆర్థిక వ్యవస్థ, అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ కీలకమైనవి: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జూన్ 8:ప్రధాని నరేంద్ర మోడీ గత 9 ఏళ్లలో పరిచయం చేసిన కొత్త భావనలలో నీలి ఆర్థిక వ్యవస్థగా పిలుచుకుంటున్న సముద్ర వనరుల ఆర్థిక వ్యవస్థ, అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ కీలకమైనవి.

శాస్త్ర సాంకేతిక శాఖ, ప్రధాన మంత్రి కార్యాలయ శాఖ, సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, పెన్షన్ల శాఖ, అణువిద్యుత్ శాఖ, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి (స్వయం ప్రతిపత్తి) డాక్టర్ జితేంద్ర సింగ్, మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా నెలపాటు జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా వ్యాపార సమ్మేళనంలో ప్రసంగించారు.

ఆర్థిక వ్యవస్థ పట్ల ప్రధాని మోదీ అనుసరించిన వైఖరి విశిష్టమైనదని, ఎక్కడా వృధా కాకుండా, అక్రమాల వల్ల నిధులు దారిమళ్ళకుండా చూడటంతో బాటు అనవసరమైన నిబంధనలను సడలించటం ద్వారా వ్యాపార నిర్వహణను సులభతరం చేసి ప్రస్తుతమున్న ఆర్థిక వ్యవస్థ స్తంభాలను పటిష్టపరచారని మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. అదే సమయంలో భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త కోణాలు అందించారని, అంతకు ముందు ప్రభుత్వాలు ఇలాంటి ముఖ్యమైన అంశాలను పట్టించుకోలేదని అన్నారు. భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో పోటీపడాలంటే అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా నిలబడి ఇప్పటిదాకా పట్టించుకోని సముద్ర వనరుల మీద, అంతరిక్ష రంగం మీద దృష్టి పెట్టి దేశ భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు అదనపు విలువ చేకూర్చటం గురించి ఆలోచించారన్నారు.

అమెరికా, రష్యా లాంటి దేశాల తరువాత చాలా ఏళ్ళకు మన అంతరిక్ష యాత్ర మొదలైనప్పటికీ, ఈ రోజు ఈ దేశాలు మన ఇస్రో (భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ) అందించిన మన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూ వాళ్ళ ఉపగ్రహాలు ప్రయోగించటం మనకు గర్వకారణమని మంత్రి వ్యాఖ్యానించారు. ఇప్పటిదాకా ప్రయోగించిన 385 విదేశీ ఉపగ్రహాలలో 353 గడిచిన 9 ఏళ్లలో ప్రయోగించినవేనని, వీటి దవాతా 174 మిలియన్ అమెరికన్ డాలర్లు ఆదాయం లభించగా యూరోపియ ఉపగ్రహాల ద్వారా 86 మిలియన్ యూరోల ఆదాయం లభించిందన్నారు.

యునైటెడ్ కింగ్ డమ్ ను దాటిపోయిన భారతదేశానిది అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ కాగా ఆ దేశపు ఉపగ్రహాలను కూడా భారతదేశం ప్రయోగించిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

నీలి ఆర్థిక వ్యవస్థకు సంబంధించినంతవరకు ప్రధాని మోదీ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో డీప్ సీ మిషన్ గురించి ప్రస్తావించారని, సముద్ర గర్భంలో దాగి ఉన్న విలువైన నీలి సంపద పట్ల ప్రజలలో అవగాహన కల్పించటమే ఆయన లక్ష్యమని కూడా మంత్రి చెప్పారు.

వ్యాపార వర్గాలు కొత్త వ్యాపార సంస్కృతిని అలవరచుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ సందర్భంగా వ్యాపారులకు పిలుపునిచ్చారు.భారతదేశంలో అందుబాటులో లేని టెక్నాలజీ అంటూ లేదని, కానీ తగిన అవగాహన లేకపోవటంతో వినియోగించుకో లేకపోతున్నారని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం సులభతర వ్యాపారానికి తగిన వాతావరణం కల్పించటం తోబాటు కొత్త వ్యాపార దక్షుల ఉత్పత్తుల మార్కెటింగ్ కు సహాయ సహకారాలు అందిస్తున్నదన్నారు.

తగిన సామర్థ్యమున్న అంకుర సంస్థలను గుర్తించాలని వ్యాపార వర్గాలకు మంత్రి పిలుపునిచ్చారు. పరాన్నజీవి అంకుర సంస్థల పర్యావరణంలో భారతదేశానికి మూడవ స్థానం దక్కిందంటే ఆ ఘనత పూర్తిగా ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. కానీ ఇది సుస్థిరంగా నిలబడాలంటే మనం మన కృషి కొనసాగించాలన్నారు.

ఖాదీ వ్యాపారాన్ని పునరుద్ధరించి 10 లక్షల కోట్లకు పైగా టర్నోవర్ సాధించేలా చేసినందుకు డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీని ప్రశంసించారు.

ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించిన.. మంత్రి గంగుల

కరీంనగర్, జూన్ 8: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్ లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో గురువారం నుండి 3రోజులపాటు నిర్వహించనున్న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఫుడ్ ఫెస్టివల్ లో ఏర్పాటు చేసిన స్టాళ్లలో న వివి

మూడపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా-డాక్టర్ గోలి మోహన్



రాజన్న సిరిసిల్ల, జూన్ 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం మూడపెల్లి గ్రామంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి డాక్టర్ గోలి మోహన్ గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు డాక్టర్ గోలి మోహన్ ని ఆలయంలోనికి సాధనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పిలవగానే కళ్యాణ మహోత్సవానికి వచ్చిన డాక్టర్ గోలి మోహన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలోయువతకు మార్గదర్శ కాలు ఇస్తుండడం అభినందనీయమని అన్నారు. యువత ఉద్యోగం సాధించి ఆర్థికంగా ఎదగాలని చేస్తున్న సేవా కార్యక్రమాలు రాబోయే తరాలకు బావి బాటలుగా నిలుస్తాయని కొనియాడారు. అనంతరండాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ మూడపెల్లి గ్రామం చైతన్యవంతమైన గ్రామం అన్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో స్వామివారి కల్యాణాన్ని మరింత అంగరంగ వైభవంగా జరిపించడానికి సహకరిస్తానని తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండి గ్రామ అభివృద్ధి చేసుకోవాలని, అందుకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. యువత చెడు దారి కాకుండా మంచి మార్గంలో ఉండాలని, రాబోయే తరాలకు మార్గ దర్శకులు కావాలని సూచించారు. వేముల నియోజకవర్గ శాసనసభ్యునిగా పోటీ చేస్తున్నానని, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు, యువకులు, మహిళలు నా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ గోలి మోహన్ ని శాలువాతో సత్కరించారు

వరంగల్‌లో నకిలీ విత్తనాల ముఠా గుట్టు రట్టు

వరంగల్ జూన్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): పోలీసులు వరంగల్ లో నకిలీ విత్తనాల ముఠా గుట్టు రట్టు చేశారు. భారీ మొత్తంలో నకిలీ విత్తనాలను సీజ్ చేశారు. 15 మంది నిందితులను అరెస్టు చేశారు. రూ. రెండు కోట్లకుపైగా విలువచేసే పత్తి నకిలీ విత్తనాలను సీజ్ చేశారు. 12 వందల టన్నుల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రింట్ మిషన్, బ్యాగ్స్, పేపర్స్, క్యూ ఆర్ కోడ్ తదితర వాటిని స్వాధీనం చేసుకున్నారు.పత్తి విత్తనాలను శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేయకుండా కేవలం జిన్నింగ్ మిల్లులోంచి తీసుకుని వాటికి రంగేసి పెద్ద మొత్తంలో విక్రయిస్తున్నారని పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో పత్తి విత్తనాల విక్రయాలు జరిగాయి. రైతులు కూడా పెద్ద మొత్తంలో కొనుగోలు చేశారు. అయితే కొనుగోలు చేసిన రైతులు తిరిగి ఇవ్వాలని, విత్తనాలను పొలంలో వేసుకోవద్దని పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రజా సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తోంది-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జూన్ 8:(నేటినిజం ప్రతినిధి): ప్రజా సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తోందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వీర్నపల్లి, రుద్రంగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా (న్యూరో ఫిజీషియన్,జనరల్ మెడిసిన్, పిల్లల స్పెషలిస్ట్, ఈఎన్టీ) నిపుణులైన డాక్టర్ల బృందాన్ని పిలిపించి మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సుమారు 500 మంది ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, తగు ఆరోగ్య సూచనలు చేసి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ మీకోసం కార్యక్రమం ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మీకోసం మీ భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోరకు మీ కోసం కార్యక్రమంలో భాగంగా వీర్నపల్లి, రుద్రంగి మండలాలలోని మారుమూల ఉన్న గ్రామాల నుండి ప్రజలు ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చొరవ తీసుకొని వీర్నపల్లి మండలం రంగంపేట్ గ్రామంలో,రుద్రంగి మండలం మానాల గ్రామంలో నిపుణులు అయిన వైద్య బృందంతో ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదని,ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆసమస్యలను తొలగించుకోవాలని సూచించారు. జిల్లాలో మారుమూల ప్రాంతంలో నివసించే ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని, జిల్లాలోని వీర్నపల్లి, రుద్రంగి పోలీస్ స్టేషన్లో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరంకి పోలీస్ వారు అడగానే ఒప్పుకొని వచ్చిన హాస్పిటల్ వారికీ, డాక్టర్ ల బృందంకి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డా.విక్రమ్ సింహారెడ్డి న్యూరో ఫిజీషియన్, డా. అరుణ జనరల్ మెడిసిన్, డా.నీలిమ పిల్లల డాక్టర్, లక్ష్మీ ప్రియా జనరల్ మెడిసిన్, డా.అభినాయ్ ఎంబిబిఎస్, డా. రవీందర్, డా యాదగిరి గౌడ్, సిఐ మోగిలి, కిరణ్, ఎస్ఐలు నవత, ప్రభాకర్ పాల్గొన్నారు.

పూడ్చిన గుడి చెరువును కొత్తగా నిర్మాణం చేపట్టాలి

-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జూన్ 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఆలయ అభివృద్ధి పేరిటపూడ్చిన గుడి చెరువును కొత్తగా నిర్మాణం చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం గుడి చెరువును ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి పేరిట పూడ్చిన గుడి చెరువును కొత్తగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. గుడి చెరువును సగం పూడ్చినందుకేనా బీఆరెస్ నాయకులు సంబరాలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. వెంటనే పుడిచిన గుడి చెరువు స్థానంలో కొత్తగా చెరువు హామీ ఇచ్చినప్పటికీ చెరువు నిర్మాణంఎం పనులు జరగడం లేదన్నారు. వెంటనే నిర్మాణం చేపట్టే విధంగా వారికి కనువిప్పు కలిగే విధంగా చూడాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. చెరువును సీఎం కేసీఆర్ వేములవాడకు వచ్చిన సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండి లాగా వేములవాడ గుడి చెరువును చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని గుర్తు చేశారు. శివరాత్రి వచ్చినప్పుడల్లా రంగురంగుల బ్రోచర్లతో గుడి చెరువును నిర్మించినట్టు, ట్యాంక్ బండు నిర్మించినట్లు, దేవాలయాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు..దశబ్ది ఉత్సవాల పేరిట చెరువుల పండగ చెప్పుకున్నటువంటి ప్రభుత్వాన్ని వేములవాడలో అభివృద్ధి చేశారని నిలదీశారు.

ఈ పాలకులకు కనువిప్పు కలగాలని మత్తడి పోచమ్మను వేడుకోవడం జరిగిందన్నారు. మరో ఆరు మాసాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, గుడి చెరువును అభివృద్ధి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, పాత సత్యలక్ష్మి, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కనికరపు రాకేష్, దూలం భూమేష్ గౌడ్, నాగుల విష్ణు, కులకాని రాజు, తోట లహరి, వస్తాది కృష్ణా గౌడ్, మండే రాజు, గంటల ప్రకాష్, కూర దేవయ్య, దండుగుల తిరుపతి, నాగుల మహేష్, వనపర్తి శంకర్, పల్లపు రాజేందర్, దండగల తిరుపతి, సాబీర్ తదితరులు ఉన్నారు.

తెలంగాణలో చెరువులు నిండు కుండలా మారాయి-ఎమ్మెల్యే రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల,జూన్ 8:(నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలంలోని కట్టలింగంపేట గ్రామంలో 12లక్షలతో నిర్మించబో తున్న గంగమ్మ దేవాలయానికి శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ఏమి వచ్చిందంటే ఒక్క కట్టలిం గంపేట గ్రామానికే దేవాలయాల అభివృద్ధి కోసం 32 లక్షలు వచ్చాయంటే తెలంగాణ వస్తే ఏమి వచ్చిందో అర్థం అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10సంవత్సరాలలోకి అడుగుపెడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో చెరువుల పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. ఒక్క కట్టలింగంపేట లోని గురునాథం చెరువును అభివృద్ధి కోసం 42లక్షలు మంజూరు చేసుకొని మిషన్ భగీరథ ద్వారా అద్భుతంగా తీర్చిదిదుకు న్నామని అన్నారు. ఇలాంటి వేసవికాల ంలో మన చెరువులు నిండుకుం డలుగా మరిపోయాయంటే ముఖ్యమ ంత్రి కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనం అని అన్నారు. కట్టలింగంపేట చెరువు పెద్దచెరువు అప్పుడు 1999లో ఎర్రచెరువు, పటేల్ చెరువు రెండింటిని కలిపి పెద్ద చెరువుగా చేయడం కోసం జర్మనీ నుండి 1కోటి రూపాయలు తీసుకొని వచ్చి మొత్తం 2మాసాల్లో పనులు పూర్తి చేస్తే ఇప్పుడు కాలువ వచ్చి అన్ని చెరువులు అనుసంధానం చేసుకొని చెరువులు అన్ని నింపుకున్నా మని అన్నారు. వేములవాడ గుడి చెరువు 165 ఎకరాల చెరువు ఎప్పటికి ఎండి పోదు శాశ్వతంగా పరిష్కారం చేసుకున్నామని అన్నారు. రాజరాజేశ్వరి జలాశయం నుండి గుడి చెరువుకు 16కోట్లతో లిఫ్ట్ వేసుకున్నా మని, తద్వారా గుడి చెరువు ఎండిపో యే పరిస్థితి ఎప్పటికి ఉండదని అన్నారు. ఒకప్పుడు నాట్లు వేద్దామంటే నీళ్లు లేని పరిస్థితి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నీటి సంపదను పెంచుకొని ఇప్పుడు వడ్లు ఆరబోద్దామంటే జాగలేని పరిస్థితి ఏర్పడిందంటే 9సంవత్సరా లలో ఎంత అభివృద్ధి చెందామో అర్థం అవుతుందని అన్నారు. రానున్న కాలంలో బిసి బంధు కింద 1లక్ష రూపాయలు ఇచ్చే కార్యక్రమం రాబోతున్నదని, అర్హులైన వారికి విడతల వారికి అందరికి ఇచ్చుకుం దామని అన్నారు. అలాగే దళితబంధు మొదటి విడతలో 100 యూనిట్లు పారదర్శకంగా మంజూరు చేసామని, రెండవ విడతలో 1100 యూనిట్లు రాబోతున్నాయని, పారదర్శకంగా అందిస్తామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో భాగంగా ఎవరి జా గలో వారు ఇండ్లు కట్టుకుంటే వారికే 3 లక్షలు ఇచ్చే కార్యక్రమం కూడా వచ్చే 2మాసాల్లో ప్రారంభం కాబో తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భైరగోని లావణ్య, రుద్రనీగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జమ్ముకశ్మీర్ ఎన్‌హెచ్-44పై ఉన్న ఉధంపూర్-రాంబన్ సెక్షన్‌లో చీనాబ్ నదిపై 2-వరుసల జైస్వాల్ వంతెన నిర్మాణం పూర్తయిందని వెల్లడించిన శ్రీ నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, జూన్ 8:జమ్ముకశ్మీర్ ఎన్‌హెచ్-44పై ఉన్న ఉధంపూర్-రాంబన్ సెక్షన్‌లో చీనాబ్ నదిపై 2-వరుసల జైస్వాల్ వంతెన నిర్మాణం పూర్తయిందని కేంద్ర రోడ్డు రవాణా డ జాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ బ్యాలెన్స్‌డ్ కాంటిలివర్ బ్రిడ్జిని 118 మీటర్ల పొడవుతో ?20 కోట్లతో నిర్మించామని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు.

ఈ వంతెన రెండు విధాలా ప్రయోజనకారిగా ఉంటుందని శ్రీ గడ్కరీ అన్నారు. మొదటిది, చందర్‌కోట్ నుంచి రాంబన్ సెక్షన్ వరకు రద్దీని తగ్గిస్తుంది, వాహనాల రాకపోకలు మరింత సులభంగా మారతాయి. రెండోది, త్వరలో ప్రారంభం కానున్న జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారి 44పై, 'అమర్‌నాథ్ యాత్ర' సమయంలో వాహనాలు, యాత్రికుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేస్తుంది.

గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, జమ్ముకశ్మీర్‌లో అద్భుతమైన జాతీయ రహదారి మౌలిక సదుపాయాలు కల్పించాలన్న నిబద్ధతతో పని చేస్తున్నట్లు శ్రీ గడ్కరీ చెప్పారు. ఈ అభివృద్ధి ఈ ప్రాంత ఆర్థిక వృద్ధికి దోహదపడటమే కాకుండా, ప్రధాన పర్యాటక కేంద్రంగా ఆకర్షణను పెంచుతుందని అన్నారు.

2023 ఆర్థిక సంవత్సరానికి రూ. 344 కోట్ల బోనస్ అందుకోనున్న రిలయన్స్ నిప్పన్ లైఫ్ పార్టిసిపేటింగ్ పాలసీదారులు

ముంబై, జూన్ 08, 2023: రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 2023 ఆర్థిక సంవత్సరంలో పార్టిసిపేటింగ్ పాలసీదారుల కోసం మొత్తం రూ.344 కోట్ల బోనస్‌ను ప్రకటించింది. కంపెనీ 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.108 కోట్లను పన్ను తర్వాత లాభాలు (2022 ఆ.సం. కంటే 65% వృద్ధి)గా అందించి బలమైన ఆర్థిక పనితీరును నమోదు చేసింది..కంపెనీ ప్రకటన ప్రకారం, మార్చి 31, 2023 నాటికి అమలులో ఉన్న రివర్షనరీ బోనస్‌తో అన్ని పార్టిసిపేటరీ పాలసీలు ప్రకటించిన బోనస్‌తో క్రెడిట్ చేయబడ్డాయి. రివర్షనరీ బోనస్‌లతో కూడిన పాలసీలకు సంబంధించి ఇది డెత్, మెచ్యూరిటీపై హామీ ప్ర యోజనాలను పెంచుతుంది. ఈ బోనస్ 2023 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ భాగస్వామ్య పాలసీదారుల ఫండ్స్ ద్వారా వచ్చే లాభాల నుండి చెల్లించబడుతుంది. ఈ బోనస్ జారీ రిలయన్స్ నిప్పన్ లైఫ్‌లో 5,69,000 మంది పాలసీ దారులకు ప్ర యోజనం చేకూరుస్తుంది. ఈ బోనస్‌లు కస్టమర్‌లు క్రమం తప్పకుండా తమ ప్రీమియంలను చెల్లించడానికి, మొత్తం పాలసీ కాల వ్యవధిలో పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తాయి కాబట్టి కంపెనీ గత 22 సంవత్సరాలుగా బోనస్‌లను క్రమం తప్పకుండా ప్రకటిస్తోంది. ఈ బోనస్ ప్రకటనపై రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈడీ, సీఈఓ, శ్రీ ఆశిష్ వోహ్రా మాట్లాడుతూ, "మా కస్టమర్‌లందరికీ శ్రేయస్సు, మనశ్శాంతిని అందించాలని మేము సంకల్పించాం. 5.6 లక్షల మంది వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే ఈ బోనస్‌ను ప్రకటించినందుకు మేం సంతోషిస్తున్నాం. వివిధ పార్టిసిపేటెడ్ పాలసీలకు ప్రకటించిన బోనస్ రేటు కస్టమర్‌లకు ఉన్నతమైన విలువను అందించడానికి మా సుస్థిరమైన ప్రయత్నాలకు నిదర్శనం. గత కొన్నేళ్లుగా మేం మైల్‌స్టోన్ ప్లాన్, స్మార్ట్ జిందగీ ప్లస్ ప్లాన్ వంటి ఎన్నో పోటీతత్వ భాగస్వామ్య ప్లాన్‌లను ప్రారంభించాం, మేం ఈ ఉత్పత్తులపై విలువను అందించడం కొనసాగించాలని ఆశిస్తున్నాం" అని అన్నారు. పార్టిసిపేటెడ్ పాలసీల క్రింద ప్రకటించిన బోనస్‌లు సంపద సృష్టిలో సహాయపడతాయి. కస్టమర్‌లు తమ దీర్ఘకాలిక జీవిత ల క్ష్యాలను నెరవేర్చుకోవడానికి వీలు కల్పిస్తాయి. అదనంగా, పాలసీ మెచ్యూరిటీపై లేదా పాలసీదారు మరణించిన దురదృష్టకర సందర్భంలో అందించే హామీ ప్రయోజనం పాలసీదారు, వారి ప్రియమైన వారికి ఆర్థిక భద్రతను అందిస్తుంది. స్థిరమైన భవిష్య త్తును నిర్ధారిస్తుంది.రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ భారతదేశంలోని ప్రముఖ, అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ జీవిత బీమా కంపెనీలలో ఒకటి. మార్చి 31, 2023 నాటికి దీని నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు (ఎంఒ) రూ.30,609 కోట్లు. మొత్తం సమ్ అష్యూ ర్డ్ రూ.85,950 కోట్లు.

స్టార్ యూనియన్ డై-ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా యాంటీ-ఫ్రాడ్ మరియు ఆడిట్ సమ్మిట్ నిర్వహిస్తోంది

హైదరాబాద్, జూన్ 8: స్టార్ యూనియన్ డై-ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ (ాజఆ లైఫ్) అనేది భారతదేశంలోని రెండు ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు డై-ఇచి లైఫ్ జపాన్ మధ్య జాయింట్ వెంచర్. ఇది జూన్ 9, 2023న ముంబైలో యాంటీ-ఫ్రాడ్ మరియు ఆడిట్ సమ్మిట్‌ను నిర్వహిస్తోంది. సమ్మిట్‌లో, సంస్థ అవినీతి రహిత వాతావరణాన్ని సాధించడానికి మరియు సంస్థలో అంతర్గత నియంత్రణను పెంపొందించడానికి, మోసాలను గుర్తించడం, దర్యాప్తు చేయడం డ నిరోధించడం ద్వారా హాని కలిగించే వ్యాపార దృశ్యంలో పెరుగుతున్న నష్టాలను నిర్వహించడం మరియు తగ్గించడంపై సాధారణ ప్రజలకు సమాచారం మరియు మార్గదర్శకత్వం అందిస్తుంది.మోసాన్ని నిరోధించడానికి మరియు అంతర్గత ఆడిట్ యొక్క కవరేజ్ మరియు ప్రభావాన్ని పెంచడానికి ఉత్తమ పద్ధతులు మరియు పరిష్కార ప్రయత్నాలను చర్చించడానికి అంతర్గత ఆడిట్ మరియు యాంటీ-ఫ్రాడ్ విభాగాలలో ప్యానలిస్ట్‌లు మరియు నిపుణులను ఈ సమావేశంలో ప్రదర్శిస్తారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎఖూ-జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఒఢా) ముంబయి శ్రీ సత్య నారాయణ్ చౌదరి పాల్గొని మోసాలపై ఇక్కడి ప్రజలకు అవగాహన కల్పిస్తారు.ాజఆ లైఫ్ తన కస్టమర్లలో మాత్రమే కాకుండా సాధారణ ప్రజలలో కూడా మోసాల గురించి అవగాహన పెంచడానికి కట్టుబడి ఉంది. ఈ వ్యక్తులు బ్యాంకులు, జీవిత/సాధారణ బీమా కంపెనీలు మొదలైన వాటితో వివిధ లావాదేవీలు చేస్తారు మరియు అనేక డిజిటల్/ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తారు, కాబట్టి వారికి అవగాహన కల్పించడం మరియు వారిని రక్షించడం చాలా ముఖ్యం.

వైద్య కళాశాలకు అనుమతి ఇప్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే..

-కృషి చేసిన మంత్రి హరీష్ రావు కు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన గులాం అహ్మద్

కరీంనగర్, జూన్ 8: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్లో వైద్య కళాశాలకు అనుమతి ఇప్పించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని, కరీంనగర్ జిల్లా ప్రజలపై, డాక్టర్ చదివే పేద, మధ్య తరగతి జిల్లాకు చెందిన విద్యార్థులపై, సీఎం కేసీఆర్ కు ఉన్నటువంటి కరుణ అపారమైనదని మరోసారి రుజువైందని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు.

కరీంనగర్ జిల్లాలో ఈసంవత్సరం వైద్య కళాశాల కు అనుమతి లభిస్తుందో లేదో అని అగమ్యగోచరంగా ఓవైపు జిల్లా ప్రజలు, మరోవైపు వైద్య విద్యార్థుల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో.. ఈ ఏడాది నుంచే కరీంనగర్ లో వైద్య కళాశాల తరగతులను నిర్వహించేందుకు, కార్పొరేట్ వైద్యాన్ని జిల్లా ప్రజలకు అందించేందుకు కంకణం కట్టుకొని కృషి చేసిన మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ కు, చొరవ తీసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావులకు గులాం అహ్మద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మత్స్యకారులను ఎంతగానో ఆదుకున్న ఘనత తెలంగాణ ప్రభుత్వందే...!!

సంగారెడ్డి జూన్ 8 (నేటి నిజం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంగారెడ్డి మత్స్యశాఖ వారు పాత వెలుగు కార్యాలయ ప్రాంగణంలో దశాబ్ది ఉత్సవాలు ఏర్పాటు చేశారు. గురువారం నాడు సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి సతీష్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పులి మామిడి రాజు,సి డి సి మాజీ చైర్మన్ విజేందర్ రెడ్డి,సి డి సి చైర్మన్ బుచ్చిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ బెస్త వారికి,ముదిరాజులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కుంటలలో, చెరువులలో లక్షలకొలది చేప పిల్లలను విడిచి మత్స్యకారులను ఎంతగానో ఆదుకున్న ఘనత కేసీఆర్ దేనని తెలిపారు. మత్స్యకారులకు ప్రమాదవ శత్తు అయినా,సాధారణంగా అయినా ఏదైనా మరణం సంబంధించిన వారికి ఐదు లక్షల భీమా అందించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక మత్స్య శాఖను అభివృద్ధిపరిచి, మత్స్యకారులకు ఎంతగానో ఆదుకుంటున్నారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమానికి జిల్లా మత్స్య శాఖ ఏ,డి సతీష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొండల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ నాగప్ప, మత్స్యశాఖ చైర్మన్ నాగేష్, టిఆర్ఎస్ పార్టి నాయకులు, మత్స్యశాఖ అధికారులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

బార్కో ప్రొజెక్షన్ టెక్నాలజీని ఉపయోగించి అండమాన్ నికోబార్ హిస్టారికల్ సెల్యులార్ జైలులో త్రివర్ణ భారతదేశం షాస్పిల్ వావ్ అనుభవాన్ని అన్‌లాక్ చేసింది

హైదరాబాద్, జూన్ 8: అండమాన్ నికోబార్ దీవులలోని సెల్యులార్ జైలు, రోజువారీ 1500 మంది సందర్శకులను కలిగి ఉన్న అత్యంత ప్రసిద్ధ చారిత్రాత్మక పర్యాటక ప్రదేశం, పర్యాటక అనుభవాన్ని మెరుగుపరచడానికి స్థానికులకు మద్దతు ఇవ్వడానికి లీనమయ్యే మల్టీమీడియా ప్రొజెక్షన్ మ్యాపింగ్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షోను ఆవిష్కరించింది. పరిశ్రమ. ప్రాజెక్ట్ యొక్క సిస్టమ్ ఇంటిగ్రేటర్ క్రియేటివ్ టీమ్ బ్రైకలర్ ఇండియా షాస్పిల్ ప్రైవేట్ లిమిటెడ్. ప్రొజెక్షన్ మ్యాపింగ్ విజువలైజేషన్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి అయిన బార్కో నుండి ప్రొజెక్టర్‌లను ఎంచుకుంది, సెల్యులార్ జైలు యొక్క అద్భుతమైన ముఖభాగంలో అద్భుతమైన ప్రొజెక్షన్ మ్యాపింగ్‌ను శక్తివంతం చేయడానికి. సెల్యులార్ జైలు, కాలాపానీ అని కూడా పిలుస్తారు, ఇది భారతదేశంలోని అండమాన్ మరియు నికోబార్ దీవులలో ఉన్న వలసరాజ్యాల కాలం నాటి జైలు. ఇది 19వ శతాబ్దం చివరలో బ్రిటిష్ వారిచే నిర్మించబడింది మరియు ఇది భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణగా మారింది.బార్కో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు లార్డ్ వీడియో వాల్ ఎక్స్‌పీరియన్స్ - వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ భల్లా ప్రకారం, "కొత్త ప్రదర్శన ఒక దృశ్యమానమైన కోలాహలం, ప్రొజెక్షన్ మ్యాపింగ్‌లో ఎప్పుడూ ఒకే చోట అనుభవించని వివిధ ప్రత్యేక మార్గాల సమ్మేళనం. ఈ ప్రదర్శనను వేరుగా ఉంచే విజువల్ అప్పీల్ మాత్రమే కాకుండా ఆధునిక సరౌండ్ సౌండ్ సిస్టమ్‌ను చేర్చడం, చుట్టుపక్కల నుండి ఆడియో రిఫరెన్స్‌లను గుర్తించడం మరియు ప్రతి ఉపరితలం నుండి చర్యను సజీవంగా తీసుకురావడం. ఏకీకృత పరివర్తనాత్మక అనుభవాన్ని సృష్టించడానికి, బార్కో మొత్తం ఐదు డి ఎల్ పి లేజర్ ప్రొజెక్టర్‌లను ఉపయోగించింది, ఇందులో రెండు యూనిట్ల ఉ60 సిరీస్ ప్రొజెక్టర్లు 32,000 ల్యూమెన్స్ యోర్ డి దౌబ్యూఏ 32 యొక్క మూడు యూనిట్లు ఉన్నాయి. మేము ఈ వినూత్న మోడల్‌లను ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నాము, అవి అధిక ప్రకాశం స్థాయిలను అందిస్తాయి మరియు జైలు గోడలను మెరుగుపరుస్తాయి. పునరుద్ధరించబడిన ప్రదర్శన భారీ విజయాన్ని సాధించింది . సెల్యులార్ జైలు ఇప్పటికే ఫుట్ ఫాల్స్‌లో ర్యాంప్-అప్‌ను చూసింది.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే రమేష్ బాబు

రా